

## అత్యంత ఆకర్షణీయంగా కొత్తూరు పార్కు

**అనకాపల్లి, జూన్ 19 (ప్రభాత వార్త):**
అనకాపల్లి పట్టణంలో కొత్తూరు దరి వీఎంఆర్‌డిఎ అధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న పార్కును అత్యంత ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, నెల రోజుల్లో పనులు అన్నివిధాల పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వీఎంఆర్‌డిఎ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణతో కలిసి పార్కు అభివృద్ధి పనులను పరిశీలించారు. పార్కులో చిన్నారులను ఆకర్షించేలా పలు జంతువుల నమూనాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పార్క్ ఆవరణలో పచ్చదనం పెంపొందించాలని ఆదేశించారు. పార్క్‌లో అన్ని వయస్సుల వారికి అవసరమైన వ్యాయామ పరికరాలను అందుబాటులో తీసుకురాలని ఆదేశించారు. పార్కు ఆవరణలో సైక్లింగ్ ట్రాక్‌లు అభివృద్ధి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, ప్రధాన ప్రణాళీకాధికారిణి శ్రీమతి దివ్య లత, DFO రమణమూర్తి, పర్యవేక్షక ఇంజినీర్ రాంబాబు, రేంజ్ ఆఫీసర్ శిరీష తదితరులు పాల్గొన్నారు

### మంత్రి అనితపై అనుచిత వ్యాఖ్యలు..

## అమర్‌నాథ్‌పై రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహ జ్వాలలు

- భగ్గుమన్న మహిళలు.. మహిళా కమిషన్ సుమోటో కేసు..
- ఎస్సీ కమిషన్ ఆదేశాలతో బిగిస్తున్న చట్టపరమైన ఉచ్చు!

**(ప్రభాతవార్త -విశాఖపట్నం)**
ఏపీ హోం మంత్రి వంగలపూడి అనితపై మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత గుడివాడ అమర్‌నాథ్ చేసినట్లు ఆరోపణలు వచ్చిన అనుచిత వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపాయి. ముఖ్యంగా మహిళా నాయకురాలిపై చేసిన వ్యాఖ్యలను మహిళలు తీవ్రంగా ఖండిస్తూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ విమర్శల పేరుతో మహిళలను అవమానించే విధంగా మాట్లాడటం ఏమాత్రం సమంజసం కాదంటూ పలువురు మహిళా సంఘాలు, సామాజిక సంస్థలు మండిపడుతున్నాయి.

ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర మహిళా కమిషన్ సుమోటోగా కేసు నమోదు చేసి గుడివాడ అమర్‌నాథ్‌కు నోటీసులు జారీ చేసింది. చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే సహించబోమని కమిషన్ స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఇక రాష్ట్ర ఎస్సీ కమిషన్ కూడా ఈ ఘటనపై స్పందించి కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని విశాఖ పోలీస్ కమిషనర్‌ను ఆదేశించింది. దీంతో అమర్‌నాథ్‌పై చట్టపరమైన ఒత్తిడి మరింత పెరిగింది. రాష్ట్ర హోం మంత్రిగా వంగలపూడి అనిత మహిళల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, చట్టాల అమలులో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో ఆమెపై వ్యక్తిగతంగా విమర్శలు చేయడం రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. రాజకీయాల్లో విభేదాలు సహజమే అయినప్పటికీ మహిళల గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పలువురు అభిప్రాయపడుతున్నారు. గుడివాడ అమర్‌నాథ్ వ్యాఖ్యల పై రాష్ట్రవ్యాప్తంగా మహిళలు భగ్గుమంటున్నారు. మహిళా గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికలలోనూ అమర్‌నాథ్ వ్యాఖ్యల (తరువాయి 8వ పేజీలో)



### మాజీ మంత్రి అమర్‌నాథ్‌పై కేసు

- మహిళా కమిషన్ సుమోటో చర్యలు
- వివరణ ఇవ్వాలని నోటీసులు

**విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త :**
ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత పై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత గుడివాడ అమర్నాథ్పై కేసు నమోదైంది. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ సుమోటోగా కేసు నమోదు చేసి, తన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని అమర్‌నాథ్‌కు నోటీసులు జారీ (తరువాయి 8వ పేజీలో)



### ఐదేళ్ళ విధ్వంసం నుండి రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాము

- విశాఖ అభివృద్ధికి వందల కోట్ల రూపాయల ప్రాజెక్టులు
- రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా కూటమి ప్రభుత్వం
- కూటమి ప్రభుత్వ రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి సభలో ఎంపీ శ్రీభరత్

**విశాఖపట్నం, జూన్ 19 (ప్రభాత వార్త):**
విశాఖపట్నం, జూన్ 19: గత ఐదేళ్లలో దెబ్బతిన్న వ్యవస్థలను పునర్నిర్మిస్తూ రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ అన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన "కూటమి ప్రభుత్వ రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, గ్రీవెన్స్ కార్యక్రమాల ద్వారా ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. విశాఖపట్నం దేశవ్యాప్తంగా మూడు జాతీయ స్థాయి కీలక ప్రాజెక్టులను సాధించిన నగరంగా నిలిచిందన్నారు.

రైల్వే జోన్ ఏర్పాటు ప్రక్రియలో కీలక పురోగతి సాధించడంతో పాటు, వాల్తేరు డివిజన్‌ను విశాఖపట్నం డివిజన్‌గా కొనసాగించేలా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు, అనుసంధాన రహదారుల అభివృద్ధి వేగంగా సాగుతున్నాయని చెప్పారు.

నగరంలో వరద సమస్యల శాశ్వత పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం రూ.200 కోట్లు మంజూరు చేసిందని, తీర ప్రాంత కోత నివారణకు మరో రూ.200 కోట్ల ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. మధురవాడ నుంచి భీమిలి వరకు 24 గంటల తాగునీటి సరఫరా, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ కోసం రూ.1,500 కోట్ల ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు.

ఆర్కే బీచ్, రుషికొండ ప్రాంతాల్లో సముద్ర కాలుష్య నివారణకు రూ.330 కోట్లతో మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్మాణం జరుగుతోందని, విశాఖను దేశంలోని ప్రముఖ ఐటీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు డేటా సెంటర్లను ఆకర్షిస్తున్నామని చెప్పారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం తిరిగి అభివృద్ధి దిశగా పయనిస్తోందని శ్రీభరత్ పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కూటమి శ్రేణులకు పిలుపునిచ్చారు.





### నియోజకవర్గ అభివృద్ధి కూటమి ప్రభుత్వానికే సాధ్యం

- 12 కోట్లు వీఎంఆర్‌డిఏ నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం
- ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**ఎలమంచిలి, జూన్ 19, ప్రభాతవార్త:**
మున్సిపాలిటీ పరిధిలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్ సంయుక్తంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు మంత్రి నారా లోకేష్, మార్గదర్శకత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్య తీసుకున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీలోని ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మౌలిక సదుపాయాలు కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇప్పటికే వి ఎం ఆర్ డి ఏ ద్వారా 9.53 కోట్లు మంజూరు అయ్యాయని, రామారాయుడుపాలెం కల్వర్టు నిర్మాణం, రైల్వే స్టేషన్ రోడ్ లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, యానాద్రి కాలువ అభివృద్ధి, వార్డులు వారీగా రోడ్లు, డ్రైనేజీ , కల్వర్టుల నిర్మాణం వంటి పనులకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రారంభమైన పనులతో కలిపి ఎలమంచిలి మొత్తం 12 కోట్ల అభివృద్ధి నిధులు (తరువాయి 8వ పేజీలో)



### సౌత్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్‌తో జిల్లా కలెక్టర్ భేటీ



**విశాఖపట్నం, జూన్ 19 (ప్రభాత వార్త):**
విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ శుక్రవారం విశాఖపట్నంలోని సౌత్ కోస్ట్ రైల్వే ప్రధాన కార్యాలయంలో జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, రైల్వే శాఖకు సంబంధించిన పలు అంశాలపై పరస్పరం చర్చించుకున్నారు. విశాఖపట్నం నగర అభివృద్ధి, రవాణా మౌలిక సదుపాయాల మెరుగుదల, ప్రజలకు మెరుగైన సేవలు అందించటంలో పరస్పర సహకారంపై వారు అభిప్రాయాలు పంచుకున్నారు.

## విశాఖకు జల భద్రతే అత్యవసరం

- జీవీఎంసీకి ఐటీ పార్క్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డా. ఓ. నరేష్ కుమార్ మెగా వాటర్ విజన్



**విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త:**
వేగంగా విస్తరిస్తున్న ఐటీ, డేటా సెంటర్లు, పారిశ్రామిక కారిడార్లు, పోర్టు ఆధారిత అభివృద్ధి, కొత్త నివాస ప్రాంతాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విశాఖపట్నం నగరానికి దీర్ఘకాలిక జల భద్రత కల్పించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఐటీ పార్క్ అసోసియేషన్ జివిఎంసీకి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు అసోసియేషన్ ఉపాధ్యక్షులు డా. ఓ. నరేష్ కుమార్ జివిఎంసీ కమిషనర్‌కు విస్తృత స్థాయి ప్రతిపాదనలు సమర్పించారు. నగరానికి ప్రధాన తాగునీటి వనరులైన మేఘాద్రిగెడ్డ, రైవాడ, తాటిపూడి, ముడసర్లోవ రిజర్వాయర్ల ఆధునికీకరణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. రిజర్వాయర్లలో పేరుకుపోయిన మట్టిని తొలగించి నిల్వ (తరువాయి 8వ పేజీలో)

### 55 మిలియన్ టన్నుల లక్ష్యంతో దూసుకెళ్తున్న దక్షిణ కోస్తా రైల్వే



- విశాఖ డివిజన్ తొలి బీడీయూ సమావేశంలో సరుకు రవాణా వృద్ధిపై దృష్టి

**విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త :**
సౌత్ కోస్ట్ రైల్వే విశాఖపట్నం డివిజన్‌లో తొలి బిజినెస్ డెవలప్‌మెంట్ యూనిట్ (బీడీయూ) సమావేశం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా ఆధ్వర్యంలో జరిగిన (తరువాయి 8వ పేజీలో)

### అవినీతి సొమ్ముతో ఏసీబీకి చిక్కిన జివిఎంసి ట్యాక్స్ కలెక్టర్



**విశాఖపట్నం, జూన్ 19 ప్రభాతవార్త**
మృతి చెందిన వ్యక్తి యొక్క లీగల్ సర్టిఫికెట్ జారీ చేసేందుకు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) పశ్చిమ జోన్ కార్యాలయంలో ట్యాక్స్ కలెక్టర్ మురుగుటు శ్రీను అనే ఉద్యోగి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఫిర్యాదుదారుడి అత్తకు సంబంధించిన లీగల్ సర్టిఫికెట్లతోపాటు పెన్షన్ ఇతర బిల్లుల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయడానికి రూ.30 వేల లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తుం డగా శుక్రవారం ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

ఏసీబీ డిఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం, పెందుర్తి మండలం శారదానగర్‌కు చెందిన కారకాన ప్రసన్న కుమార్ తన అత్త వెన్ను చిన్నతల్లి పెన్షన్, ఇతర ప్రయోజనాల బిల్లుల మంజూరు కోసం జీవీఎంసీ పశ్చిమ జోన్ కార్యాలయాన్ని (తరువాయి 8వ పేజీలో)

### పాత కేసు కక్షతో యువతిపై కత్తెర దాడి.. పెందుర్తిలో కలకలం



**పెందుర్తి, జూన్ 19, ప్రభాతవార్త**
యువతిపై కక్ష పెంచుకున్న యువకుడు ఒక్కసారిగా కత్తెరతో మెడపై దాడి చేశాడు. వివరాల్లోకి వెళ్తే పెందుర్తి మండలం దుగ్గ వానిపాలెం లో శుక్రవారం ఉదయం చోటు చేసుకున్న దారుణ ఘటన స్థానికంగా కల కలం రేపింది గతంలో నమోదైన పోక్సో కేసుకు సంబంధించిన వివాదం మళ్లీ తెరపైకి రావడంతో ఓ యువతిపై కత్తెరతో దాడి జరిగినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం పాయక రావుపేటకు చెందిన ఓ యువకుడిపై గతంలో పోక్సో కేసు నమోదైంది ఆ కేసుకు సంబంధించిన (తరువాయి 8వ పేజీలో)

### నా పేట ప్రజలు, కూటమి నాయకత్వం ఉన్నంత వరకు నన్ను ఎవరు ఏమీ చేయలేరు



- పాయకరావుపేట అభివృద్ధే నా లక్ష్యం : హోం మంత్రి అనిత



**నక్కపల్లి, జూన్ 19, ప్రభాత వార్త:**
నియోజకవర్గ ప్రజలు కూటమి ప్రభుత్వం అండగా ఉన్నంత వరకు ఎవరు నన్నేమీ చేయలేరని వారి తాటాకు చప్పట్లకు భయపడే ప్రసక్తే లేదని నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తూ నడవడమే నా ధ్యేయమని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గంలో శుక్రవారం విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నక్కపల్లి మండలం దొడ్డిగల్లు జంక్షన్ నుంచి వేంపాడు (తరువాయి 8వ పేజీలో)

## నియోజకవర్గ అభివృద్ధి కూటమి ప్రభుత్వానికే సాధ్యం..

(7వ పేజీ తరువాయి)

అందుతున్నాయని అన్నారు. ఇవ్వగలం పాదయాత్ర సందర్భంగా ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరిస్తున్నామని, గతంలో పెండింగ్లో ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపిస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలను పట్టణీకరణ దిశగా అభివృద్ధి చేస్తూ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే వాతావరణాన్ని సృష్టిస్తున్నామని తెలిపారు. ప్రతిపక్ష వైసిపి నేతలు విమర్శలకు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఘాటుగా స్పందించారు. గత ఐదేళ్లలో ఎలమంచిలి అభివృద్ధి పూర్తిగా విస్మరించిన వారు నేడు అభివృద్ధి పనులపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. జగనన్న కాలనీలో డ్రైనేజీలు, కాలువలు రహదారులు వంటి కనీసం మౌలిక వసతులు కూడా లేకుండా గత ప్రభుత్వం వదిలేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. అభివృద్ధిని మేకప్ గా అభివర్ణించి వారికి క్షేత్రస్థాయిలో జరుగుతున్న కోట్ల రూపాయలు పనులే సమాధానం చెబుతున్నాయని వ్యాఖ్యానించారు. ప్రజలకు ఉపయోగపడే రోడ్లు, కాలువలు, కలవర్టులు ఇతర మౌలిక సదుపాయాలు కల్పన ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని, విమర్శలతో కాదు పనులతోనే ప్రజలు విశ్వాసాన్ని పొందగలమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఎలమంచిలి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేవరకు అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, పిఎసిఎస్ ఛైర్మన్ గోపి, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, కోటారు నరేష్, కర్రీ ఝాన్సీ, లాలం సోమనాయుడు, లవుడు లోవరాజు, లంకా ఉదయ్, కూటమి నాయకులు, వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## 55 మిలియన్ టన్నుల లక్ష్యంతో దూసుకెళ్తున్న దక్షిణ కోస్తా రైల్వే

(7వ పేజీ తరువాయి)

ఈ సమావేశంలో రైల్వే ఉన్నతాధికారులతో పాటు ప్రధాన సరుకు రవాణా భాగస్వామ్య సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సరుకు లోడింగ్, ఆదాయ సాధనపై సమీక్ష నిర్వహించిన అధికారులు, 55 మిలియన్ టన్నుల సరుకు లోడింగ్ లక్ష్యాన్ని చేరుకునేందుకు కార్యాచరణను చర్చించారు. ఈ లక్ష్య సాధనకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు. కాంకర్, విశాఖపట్నం పోర్టు అథారిటీ , గంగవరం పోర్టు , రాష్ట్రీయ ఇస్పాట్ నిగమ్ లిమిటెడ్ , హెచ్ పీ సీ ఎల్ తదితర సంస్థల ప్రతినిధులతో రేకుల లభ్యత, రవాణా సమయం, సరుకు నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు. వినియోగదారుల సమస్యలకు తక్షణ పరిష్కారం అందిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా రోడ్డు మార్గం నుంచి రైల్వే మార్గానికి మరింత సరుకు రవాణాను మళ్లించే అవకాశాలను అన్వేషించాలని సూచించారు. అలాగే లోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. రైల్వే ప్రోత్సాహక పథకాలను వినియోగించుకుని అదనపు సరుకు రవాణా అవకాశాలను పెంచాలని వినియోగదారులకు సూచించిన అధికారులు, రైల్వేలు--పరిశ్రమల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. సరుకు రవాణా రంగంలో కొత్త అవకాశాల అన్వేషణ, వినియోగదారుల సమస్యల పరిష్కారం, 55 మిలియన్ టన్నుల లక్ష్య సాధనే ఈ సమావేశం ప్రధాన అజెండాగా నిలిచింది.

## అవినీతి సొమ్ముతో ఏసీబీకి చిక్కిన జివిఎంసి ట్యాక్స్ కలెక్టర్

(7వ పేజీ తరువాయి)

సంప్రదించారు. ఈ ప్రక్రియను పూర్తి చేయాలంటే రూ.30 వేల లంచం ఇవ్వాలని ట్యాక్స్ కలెక్టర్ మురుగుటు శ్రీను డిమాండ్ చేసాడు. దీనితో బాధితుడు న్యాయం గా చేయవలసిన పని లంచం అడగడం తో ఏసీబీ అధికారుల కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు శుక్రవారం మధ్యాహ్నం ఏసీబీ అధికారులు జీవీఎంసీ పశ్చిమ జోన్ కార్యాలయంలోనే లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండ్ గా మురుగుటు శ్రీనును పట్టుకున్నారు. లంచంగా స్వీకరించిన నగదును స్వాధీనం చేసుకున్నారు. మురుగుటు శ్రీను 2006లో కారుణ్య నియామకంతో పీహెచ్ వర్కర్‌గా ఉద్యోగంలో చేరి, అనంతరం పదోన్నతి పొంది 2024 ఫిబ్రవరి 1న ట్యాక్స్ కలెక్టర్‌గా నియమితులయ్యారు. ప్రస్తుతం 2026 జనవరి నుంచి జీవీఎంసీ పశ్చిమ జోన్‌లో ట్యాక్స్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అవినీతి సొమ్ముతో దొరికిన నిందితుడిని అరెస్టు చేసి విశాఖ ప్రత్యేక ఎస్పీఈ అండ్ ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరుపరచనున్నట్లు ఏసీబీ డిఎస్పీ తెలిపారు.

## విద్యార్థులకు యూనిఫాంలు, పుస్తకాల పంపిణీ

**ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తోంది: టీడీపీ నాయకులు**

పిఎంపాలెం, జూన్ 19, ప్రభాతవార్త :



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఆరో వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గరే గురునాథ్ చేతుల మీదుగా ఎస్ఆర్‌కేవీఎం కిట్లను ఎంపీయూపీఎస్ లక్ష్మీవానిపాలెం పాఠశాల విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలు, పుస్తకాలు అందించడంతో పాటు విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేస్తోందని తెలిపారు. అలాగే 'తల్లికి వందనం' వంటి పథకాల ద్వారా విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన బోధన అందిస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్రీనివాసరావు, బీసీ సెల్ అధ్యక్షుడు రెడ్డి సత్యనారాయణ, యూనిట్ ఇన్‌చార్జి కుప్పక రామకృష్ణ, వార్డు కోశాధికారి కొరగంజి సూరిబాబు, పోతిన నాయుడు, పిల్ల రమేష్, పాఠశాల చైర్‌పర్సన్ సన్యాసమ్మ, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఏయూలో పలువురు డీన్‌లు, అసోసియేట్ డీన్‌ల నియామకం

**నియామక ఉత్తర్వులు అందజేసిన వీసీ రాజశేఖర్**

విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త :4

ఆంధ్రా విశ్వవిద్యాలయంలో పలు కీలక పరిపాలనా పదవులకు డీన్‌లు, అసోసియేట్ డీన్‌లను నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.పీ. రాజశేఖర్ నియామక ఉత్తర్వులను అందజేసి అభినందించారు.

ఐక్యూఏసీ కోఆర్డినేటర్‌గా ఆచార్య ఎన్. అన్నపూర్ణ, పీజీ ప్రొఫెషనల్ కోర్సుల డీన్‌గా ఆచార్య వై. అబ్బులు, యూజీ పరీక్షల డీన్‌గా ఆచార్య బి. మునిస్వామి, బ్రాండింగ్-మీడియా అసోసియేట్ డీన్‌గా ఆచార్య సి.ఎం. వినయ్ కుమార్ నియమితులయ్యారు.

అలాగే ఆర్ అండ్ డీ అసోసియేట్ డీన్‌లుగా ఆచార్య టి.ఆర్. జ్యోత్స్న, పి. ఏడుకొండలు, సీడీఓఈ అసోసియేట్ డైరెక్టర్‌గా ఆచార్య వి. లక్ష్మి, పీజీ ప్రొఫెషనల్ కోర్సుల అసోసియేట్ డీన్‌గా ఆచార్య పి.వి. లక్ష్మీనారాయణ, కాన్ఫిడెన్షియల్ (ఎగ్జామినేషన్స్) డీన్‌గా ఎల్.ఎస్.వి. ప్రసాద్ నియమితులయ్యారు.

విద్యార్థి సంక్షేమం, ఆలుమ్ని వ్యవహారాలు, స్పాట్ వాల్యుయేషన్, హాస్పిటాలిటీ-ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ తదితర విభాగాలకు కూడా కొత్త నియామకాలు చేపట్టారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నన్ను ఎవరు ఏమీ చేయలేరు

(7వ పేజీ తరువాయి)

టోల్ ప్లాజా వరకు కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు.

అనంతరం భారతి కన్వెన్షన్‌లో నిర్వహించిన విజయోత్సవ సభలో హోంమంత్రి పాల్గొని ప్రసంగించారు. వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ అభివృద్ధి, సంక్షేమ స్టాల్స్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ గత రెండేళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు. ప్రజలకు సేవ చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. తాను 2013 వరకు ఒక సాధారణ ఉపాధ్యాయినిగా పనిచేశానని, ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకుండానే ప్రజల ఆశీర్వాదంతో రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. 2014-19 మధ్య ఎమ్మెల్యేగా పాయకరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానని, 2019-24 మధ్య ప్రజా సమస్యలపై పోరాటాలు చేశామని తెలిపారు. 2024 ఎన్నికల్లో పాయకరావుపేట ప్రజలు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 47 వేల మెజారిటీతో గెలిపించారని గుర్తుచేశారు. ప్రజల ఆశీర్వాదం వల్లే మంత్రి పదవి దక్కిందని, ఎక్కడికి వెళ్లినా నియోజకవర్గ అభివృద్ధే తన ఆలోచన అని అన్నారు. రెండేళ్లలో పాయకరావుపేట నియోజకవర్గంలో సుమారు రూ.650 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని హోంమంత్రి వెల్లడించారు. పందూరు వంతెన పనులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, త్వరలోనే వంతెనను ప్రారంభిస్తామని తెలిపారు. సోమిదేవపల్లి గ్రామంలో రూ.9 కోట్లతో రిటైనింగ్ వాల్ నిర్మాణం జరుగుతోందని, అణుకు గిరిజన గ్రామానికి రూ.3 కోట్లతో రహదారి నిర్మిస్తున్నామని చెప్పారు. అడ్డరోడ్డు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో నియోజకవర్గ యువతకు 20 వేల ఉద్యోగాలు కల్పిస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు మంత్రి నారా లోకేష్ చేసిన కృషిని కొనియాడుతూ, రైతుల త్యాగాలతోనే ఆ పరిశ్రమ సాధ్యమవుతుందని చెప్పారు. ఉపమాక శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, సీఎస్ఆర్ నిధులతో ఉపమాక చెరువు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు. ఆలయంలో జరిగిన చోరీ కేసును పోలీసులు 48 గంటల్లోనే ఛేదించారని తెలిపారు. ఎన్నికల వరకు మాత్రమే పార్టీలు ఉంటాయని, ఎన్నికల అనంతరం అభివృద్ధి, సంక్షేమమే తమ లక్ష్యమని హోంమంత్రి స్పష్టం చేశారు. విమర్శలకు భయపడేది లేదని, ప్రజల కోసం ఎన్ని అవమానాలైనా భరిస్తానని చెప్పారు. తన ధైర్యం పాయకరావుపేట ప్రజలు, రాష్ట్ర ప్రజలు, కూటమి నాయకత్వమేనని పేర్కొన్నారు.

సభలో అనకాపల్లి జిల్లా టీడీపీ అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ఉమ్మడి విశాఖ జిల్లా తీవ్రంగా నష్టపోయిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. అనకాపల్లి జిల్లాకు పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు హోంమంత్రి అనిత ఎన్నో ప్రజా పోరాటాలు చేశారని కొనియాడారు. ఆమె నాయకత్వంలో పాయకరావుపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ముందుగా రాష్ట్ర హోం మంత్రి అనితకు వెంకటేష్ నాయకత్వంలో గజమాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్ , జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ , బిజెపి మండల శాఖ అధ్యక్షులు పోలినాటి నానాజీ, మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, గింజల లక్ష్మణరావు, పెట్ల లింగం నాయుడు, చించెలుపు పద్దు, యాల వరహాలు, పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి , వెలగ శ్రీను దార్ల కృష్ణ , గుర్రం రామకృష్ణ, దేవర సత్యనారాయణ, రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పాకలపాటిరవి వర్మ,కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు నాయకులు పెద్దిరెడ్డి చిట్టిబాబు , వినోద్ రాజు, వైబోయిన వెంకటరమణ, రమకుమారి, మునిషా బేగం, కురం దాసు నూకరాజు , నల్లపరాజు వెంకటరాజు,విలియం కేరి, వెలగ సుధాకర్ , పేకేటి రాజారావు , కోసూరి శ్రీనివాసరావు,అయినంపూడి అప్పలరాజు, పల్లా రాంబాబు, కురం దాసు అప్పలరాజు,పాము గణేష్ , గోసల చిన్న తాతారావు , శ్రీకాంత్, మెరుగు నాగేశ్వరరావు, పేర్ల శ్రీను, పిక్కి గంగరాజు ,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విశాఖకు జల భద్రతే అత్యవసరం

(7వ పేజీ తరువాయి)

సామర్థ్యాన్ని పెంచడం, ఆనకట్టల భద్రతా తనిఖీలు నిర్వహించడం, క్యాచ్‌మెంట్ ప్రాంతాలను రక్షించడం, ఆధునిక సెన్సార్లతో నీటి మట్టాలను నిరంతరం పర్యవేక్షించడం వంటి చర్యలను అత్యవసరంగా చేపట్టాలని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే అత్యంత కీలక జలాశయాల్లో ఒకటైన రైవాడ రిజర్వాయర్‌పై ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయడం ద్వారా నీటి ఆవిరీభవనాన్ని గణనీయంగా తగ్గించడంతో పాటు విద్యుత్ ఉత్పత్తి కూడా సాధ్యమవుతుందని ప్రతిపాదించారు. అదేవిధంగా తాటిపూడి రిజర్వాయర్‌ను సైక్లోన్ ప్రభావాలకు తట్టుకునేలా మరింత బలోపేతం చేయాలని, ముడసర్లోవ రిజర్వాయర్‌ను పూర్తిస్థాయిలో పునరుద్ధరించి నగరానికి అదనపు నీటి నిల్వ వనరుగా అభివృద్ధి చేయాలని సూచించారు.

భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పోలవరం ప్రాజెక్టు ద్వారా వచ్చే నీటిని నిల్వ చేసేందుకు ప్రత్యేక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు, కొత్త నిల్వ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అలాగే నగర పరిసర ప్రాంతాల్లో కొత్త రిజర్వాయర్ల నిర్మాణ సాధ్యతపై అధ్యయనాలు చేపట్టాలని, సంప్రదాయ చెరువులు, కుంటలను పునరుద్ధరించి భూగర్భ జలాలను పెంపొందించే చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రపంచంలోని ప్రముఖ నగరాల్లో అమలు చేస్తున్న స్మార్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ విధానాలను విశాఖలో కూడా ప్రవేశపెట్టాలని డా. నరేష్ కుమార్ సూచించారు. సింగపూర్ తరహాలో స్మార్ట్ లీకేజీ డిటెక్షన్ వ్యవస్థలు, టోక్యో మాదిరిగా ప్రెజర్ మేనేజ్‌మెంట్ జోన్లు, పరిశ్రమలకు శుద్ధి చేసిన మురుగు నీటి వినియోగం, కృత్రిమ మేధస్సు ఆధారిత నీటి డిమాండ్ అంచనాలు, డిజిటల్ వాటర్ ట్విన్ వ్యవస్థలు, స్మార్ట్ మీటరింగ్ వంటి సాంకేతిక పరిజ్ఞానాలను అమలు చేయాలని ప్రతిపాదించారు. డేటా సెంటర్లు, ఐటీ పార్కులు, తయారీ పరిశ్రమలు భవిష్యత్‌లో భారీ స్థాయిలో నీటిని వినియోగించే అవకాశం ఉన్నందున ఇప్పటి నుంచే ప్రత్యేక పారిశ్రామిక నీటి కేటాయింపులపై విధాన నిర్ణయాలు తీసుకోవాలని ఆయన సూచించారు. విశాఖ నగరానికి 2050 వరకు అవసరమయ్యే నీటి డిమాండ్, వాతావరణ మార్పుల ప్రభావం, కరవు పరిస్థితులు, పారిశ్రామిక అవసరాలను సమగ్రంగా పరిగణనలోకి తీసుకుని "విశాఖ వాటర్ సెక్యూరిటీ విజన్--2050" పేరుతో ప్రత్యేక మాస్టర్ ప్లాన్ రూపొందించాలని కోరారు. "విశాఖ అభివృద్ధి వేగానికి అనుగుణంగా నీటి మౌలిక సదుపాయాలను ఇప్పటి నుంచే విస్తరించకపోతే భవిష్యత్‌లో తీవ్రమైన నీటి ఒత్తిడి ఎదురయ్యే అవకాశం ఉంది. సాంకేతికత, జలాశయాల అభివృద్ధి, నీటి పునర్వినియోగం, భూగర్భ జలాల సంరక్షణ వంటి అంశాలపై ముందస్తు చర్యలు తీసుకుంటే విశాఖ దేశంలోనే ఆదర్శవంతమైన జల భద్రత కలిగిన నగరంగా ఎదుగుతుంది" అని డా. ఓ. నరేష్ కుమార్ పేర్కొన్నారు.

# 23న విశాఖలో ఏపీ శాసనసభ పిటిషన్స్ కమిటీ పర్యటన

విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్స్ కమిటీ ఈ నెల 23న విశాఖపట్నం జిల్లాలో పర్యటించనుంది. కమిటీ సభ్యులు జూన్ 22న విజయవాడ నుంచి జన్మభూమి ఎస్ఎఫ్ ఎక్స్‌ప్రెస్ ద్వారా బయలుదేరి అదే రోజు సాయంత్రం విశాఖపట్నానికి చేరుకుంటారు. జూన్ 23 ఉదయం 10 గంటలకు కమిటీ వివిధ శాఖల అధికారులతో కలెక్టరేట్ మీటింగు హాలులో సమావేశమై ప్రజా పిటిషన్లకు సంబంధించిన అంశాలపై సమీక్ష నిర్వహించనుంది.

ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ శాఖకు సంబంధించిన ఏపీఐఐసీ భూవివాదాలు, గాజువాక అపారెల్ పార్క్, పునరావాస కుటుంబాలకు ప్లాట్ల కేటాయింపు తదితర అంశాలపై చర్చ సాగనుంది. అనంతరం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఉ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖకు సంబంధించిన టిడిఆర్ ఆస్తులు, రోడ్డు విస్తరణ, భూసేకరణ పరిహారం అంశాలపై సమీక్ష ఉంటుంది. రెవెన్యూ శాఖకు సంబంధించిన 22-ఏ జాబితా, గృహ స్థలాల క్రమబద్ధీకరణ, నిషేధిత ఆస్తుల జాబితా నుంచి భూముల తొలగింపు అంశాలపై కూడా కమిటీ చర్చించనుంది.

అదేవిధంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉ ఇన్వెస్ట్‌మెంట్ శాఖ పరిధిలో జెట్టి నిర్మాణం, జి.ఓ.ఎం.ఎస్. నెం.26 అమలు అంశాలపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకోనుంది. కమిటీ సభ్యులు జూన్ 23 రాత్రి విశాఖపట్నం నుంచి ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో విజయవాడకు బయలుదేరి, జూన్ 24 ఉదయం అక్కడికి చేరుకుంటారు. ఈ మేరకు సెక్రటరీ జెనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర షెడ్యూల్ తో కూడిన ప్రకటన విడుదల చేశారు.

# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, ముఖ్యమంత్రి మార్గదర్శకాల మేరకు ప్రతి నెల మూడో శనివారం నిర్వహిస్తున్న "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా శనివారం "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. ఉదయం 6 గంటల నుంచి ప్రారంభించి అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేలా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలు, రికార్డు గదులు, స్టోర్‌రూములు, సాధారణ వినియోగ ప్రదేశాల్లో పరిశుభ్రత చర్యలను విస్తృతంగా చేపట్టాలన్నారు.



జిల్లాలో 86 ప్రభుత్వ శాఖలకు చెందిన 4,456 మంది యూజర్లు కార్యక్రమంలో భాగస్వాములవుతున్న నేపథ్యంలో ప్రతి శాఖ అధికారి వ్యక్తిగత పర్యవేక్షణలో కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు.

కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలు, వివరాలను తప్పనిసరిగా సాసా యాప్‌లో అప్లోడ్ చేయాలని, అప్లోడ్ ప్రక్రియను సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వయంగా పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. తమ పరిధిలోని కార్యాలయాల వివరాలు, నివేదికలు సక్రమంగా నమోదు అయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. స్వచ్ఛత, పారిశుద్ధ్యానికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం చేపడుతున్న స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శుక్రవారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు.

### 18,573 మంది రైతుల ఖాతాల్లో

# నేడు రూ.7,000 చొప్పున జమ

**పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాల నిధుల విడుదల**

విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ (పీఎం కిసాన్) పథకం 23వ విడత, అన్నదాత సుఖీభవ పథకం కింద 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తొలి విడత ఆర్థిక సాయాన్ని శనివారం రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేయనున్నాయి.

విశాఖపట్నం జిల్లాలోని 18,573 మంది రైతు కుటుంబాలకు ఈ పథకాల ద్వారా లబ్ధి చేకూరనుంది. ఒక్కో రైతు కుటుంబానికి మొత్తం రూ.7,000 చొప్పున అందజేయనున్నారు. ఇందులో పీఎం కిసాన్ పథకం కింద రూ.2,000, అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.5,000 చొప్పున డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) విధానంలో రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు.

ఈ సందర్భంగా జాతీయ స్థాయి కార్యక్రమాన్ని పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని హుగ్లీ జిల్లా తారకేశ్వర్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం 3.45 గంటలకు నిర్వహించనున్నారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గంలో నిర్వహించనున్నారు.

అదే విధంగా జిల్లాలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. భీమిలి నియోజకవర్గంలో ఆనందపురం మండలం బొని గ్రామంలోని కళ్యాణ మండపంలో, గాజువాక నియోజకవర్గంలో దువ్వాడ సమీపంలోని మంగళపాలెం గ్రామంలో, పెందుర్తి నియోజకవర్గంలో సబ్బవరంలో కార్యక్రమాలు జరగనున్నాయి. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంపై అవగాహన కల్పించడంతో పాటు పథకాల ప్రయోజనాలను వివరించేందుకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అప్పలస్వామి కోరారు

## ఈ నెల 30న గిరిజన విశ్వవిద్యాలయం తొలి స్నాతకోత్సవం

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా డిగ్రీ పట్టాల ప్రదానం**

విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాల యం తొలి స్నాతకోత్సవాన్ని ఈ నెల 30న ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమా నికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ టి. శ్రీనివాసన్ తెలిపారు. 2021 నుంచి 2026 విద్యా సంవత్సరాల మధ్య వివిధ కోర్సులు పూర్తి చేసిన సుమారు 400 మంది విద్యార్థులకు రాష్ట్రపతి చేతుల మీదుగా డిగ్రీ పట్టాలను ప్రదానం చేయనున్నారు. అలాగే ప్రతిభ కనబరిచిన సుమారు 15 మంది విద్యార్థులకు బంగారు పతకాలు అందజేయనున్నారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తదితర ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలిపారు. విశ్వవిద్యాలయ చరిత్రలో తొలి స్నాతకోత్సవం అత్యంత కీలక ఘట్టమని పేర్కొన్న అధికారులు, కార్యక్రమ ఏర్పాట్లను ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు వెల్లడించారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం, విశ్వవిద్యాలయ అధికారులు భద్రతా, ప్రోటోకాల్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు.

## అమర్‌నాథ్‌పై రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహ జ్వాలలు

(7వ పేజీ తరువాయి)

పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మరోవైపు హోం మంత్రి అనితకు మహిళా సంఘాలు, వివిధ వర్గాల ప్రజల నుంచి మద్దతు పెరుగుతోంది. ప్రజా జీవితంలో ఉన్న మహిళా నాయకులపై వ్యక్తిగత దూషణలు, అవమానకర వ్యాఖ్యలు చేయడం సమాజానికి మంచిది కాదని, అలాంటి ధోరణిని అరికట్టాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

మహిళా కమిషన్, ఎస్సీ కమిషన్ జోక్యంతో ఈ వ్యవహారం రాజకీయ వివాదాన్ని దాటి చట్టపరమైన కోణంలోకి వెళ్లగా, గుడివాడ అమర్‌నాథ్ నోటీసులకు ఇచ్చే సమాధానం, తదుపరి పరిణామాలపై రాష్ట్ర రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## మాజీ మంత్రి అమర్‌నాథ్‌పై కేసు

(7వ పేజీ తరువాయి)

చేసింది. ప్రజా ప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, మహిళల గౌరవానికి భంగం కలిగించే వ్యాఖ్యలను సహించబోమని కమిషన్ స్పష్టం చేసినట్లు సమాచారం. అదేవిధంగా ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎస్సీ కమిషన్ కూడా ఈ ఘటనపై స్పందించింది. హోం మంత్రిపై చేసిన వ్యాఖ్యలను పరిశీలించి, తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శంకబ్రత బాగ్చి నేతృత్వం లోని విశాఖపట్నం పోలీసు యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది.

## యువతిపై కత్తెర దాడి..

(7వ పేజీ తరువాయి)

విషయాలపై యువతితో ఘర్షణ చోటు చేసుకుంది. ఈ క్రమంలో ఆగ్రహానికి గురైన యువకుడు కత్తెరతో యువతి మెడపై దాడి చేసినట్లు తెలుస్తోంది దీంతో ఆమె తీవ్రంగా గాయపడింది స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన యువతిని విశాఖ కింగ్ జార్జ్ ఆస్పత్రి (కేజీహెచ్)కు తరలించారు. ప్రస్తుతం ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు బాధితురాలి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు పర్యవేక్షణ కొన సాగిస్తున్నారు ఘటనపై సమాచారం అందుకున్న పెందుర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దాడికి గల పూర్తి కారణాలు నిందితుడి పాత్రపై విచారణ కొనసాగు తోంది ఈ ఘటనతో దుగ్గ వానిపాలెం ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

## జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 20 వినతులు

**ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు : చీఫ్ సిటీ ప్లానర్**



విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త :

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ నిర్వహించిన టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమంలో మొత్తం 20 వినతులు స్వీకరించినట్లు జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ఎ. ప్రభాకరరావు తెలిపారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీపీలు, డీసీపీలు, ఏసీపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. స్వీకరించిన 20 వినతుల్లో మధురవాడ జోన్ నుంచి 5, ఈస్ట్ జోన్ నుంచి 6, నార్త్ జోన్ నుంచి 1, వెస్ట్ జోన్ నుంచి 1, పెందుర్తి జోన్ నుంచి 4, గాజువాక జోన్ నుంచి 3 వినతులు అందినట్లు తెలిపారు. అందిన ఫిర్యాదులు, అర్జీలపై సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్ణీత గడువులో స్పందించి పరిష్కరించాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించిన ఫిర్యాదులు, సమస్యలు, అర్జీలను ప్రతి శుక్రవారం నిర్వహించే టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌లో ప్రజలు నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

## కారుమూరి సునీల్ అరెస్ట్ కక్షసాధింపు చర్యే: వైఎస్సార్‌సీపీ



విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త :

మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు కుమారుడు కారుమూరి సునీల్‌ను అక్రమంగా అరెస్ట్ చేసి వేధించడం రాజకీయ కక్షసాధింపు చర్యేనని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్ ఆరోపించారు. విశాఖలోని పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మద్యం కేసు పేరుతో వైఎస్సార్‌సీపీ నాయకులను ఉద్దేశపూర్వకంగా ఇరికించే ప్రయత్నం జరుగుతోందన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మద్యం సరఫరా, విక్రయాలు పారదర్శకంగా జరిగాయని, అక్రమ మద్యాన్ని నియంత్రించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. కారుమూరి సునీల్‌పై నమోదు చేసిన కేసు రాజకీయ కుట్రలో భాగమేనని ఆరోపించిన ఆయన, ప్రభుత్వం కక్షపూరిత చర్యలను మానుకోవాలని, లేకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## పేద గిరిజన కుటుంబానికి సుబ్బారావు ఆర్థిక సాయం

### దుస్తులు, నిత్యావసర సరుకులు పంపిణీ





పాడేరు,జూన్19, ప్రభాతవార్త:

కించూరు పంచాయతీ తోటగొంది గ్రామం నందు నిరుపేద కుటుంబానికి చెందిన జిలుగుల లక్ష్మయ్య కు చెందిన ఇల్లు వర్షాలు తాకిడికి పూర్తిగా కూలిపోయి నిరాదరణ కు గురయ్యారు.ఈ సమాచారం తీసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు హుటాహుటిన తోటగొంది గ్రామానికి వెళ్లి జిలుగుల లక్ష్మయ్య కుటుంబాన్ని పరామర్శించి అనంతరం వారి కుటుంబానికి ఇంటి నిర్మాణం కొరకు 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడమే కాకుండా బాధిత కుటుంబానికి చెందిన పిల్లలకు దుస్తులు మరియు దుప్పట్లు, నిత్యవసర సామాగ్రి అందజేసి సుబ్బారావు తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు తో పాటు పాడేరు మాజీ ఉప సర్పంచ్ రామ్ నాయుడు, బీసీ విభాగం కొణతాల ప్రశాంత్,జిల్లా నెయ్యల సంఘం అధ్యక్షులు ఎర్రవరపు వెంకట అప్పారావు,సినీ విభాగం అసోసియేట్ డైరెక్టర్ కాపు మహేంద్ర, యూట్యూబ్ అండ్ సోషల్ మీడియా ప్రకాష్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రధాని 12 ఏళ్ల సుపరిపాలనలో అభివృద్ధి- సంక్షేమంపై చిత్ర ప్రదర్శన

### ప్రదర్శన ప్రారంభించిన జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతకుమారి



పాడేరు,జూన్19,ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు భారతీయ జనతా యువ మోర్చా, మైనారిటీ మోర్చా సంయుక్త ఆధ్వర్యంలో, దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో విజయవంతంగా పూర్తయిన 12 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు దేశ పురోగతిని ప్రజలకు వివరించే ఉద్దేశ్యంతో ప్రత్యేక ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో శుక్రవారం నిర్వహించారు. జూన్ 19, 20, 2026 తేదీలలో నిర్వహిస్తున్న ఈ చిత్ర ప్రదర్శన కార్యక్రమాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా బీజేపీ అధ్యక్షురాలు మఠం శాంతకుమారి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శాంతకుమారి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరువయ్యాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మరియు "12 ఏళ్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుపరిపాలన" రాష్ట్ర కన్వీనర్ పెనుమాక రవికుమార్, భారతీయ జనతా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు మినుముల గోపాల పాత్రుడు, సార్ పాడేరు అసెంబ్లీ ఇంచార్జి సల్లా రామకృష్ణ, ట్రైకార్ డైరెక్టర్ కృష్ణారావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నందోలి ఉమా మహేష్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు లకే అబ్బాయి దొర, మాజీ యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్యకొండ బాబు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కేజీయా రాణి తదితరులు పాల్గొన్నారు.ప్రదర్శనలో కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, గిరిజన సంక్షేమ కార్యక్రమాలు, మహిళా సాధికారత, యువత ఉపాధి అవకాశాలు, డిజిటల్ ఇండియా, స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్ వంటి కార్యక్రమాలకు సంబంధించిన చిత్రాలు మరియు సమాచారాన్ని ప్రదర్శించారు. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను సందర్శకులు ఆసక్తిగా తిలకించారు.టీడీపీ పాడేరు ఇంచార్జి ఈశ్వరి, బొర్రా విజయరాణి విద్యార్థులు, మహిళలు, కార్మికులు, ఆర్టీసీ ఉద్యోగులు, బీజేపీ కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రదర్శనను సందర్శించారు. "సేవ, సుశాసన, గరీబ్ కళ్యాణ్" అనే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, కేంద్ర ప్రభుత్వ విజయాలను ప్రజలకు చేరవేయడమే ఈ ప్రదర్శన కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక తెలిపారు.

## వర్షంలోనూ అమ్మవారి భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు

పాడేరు,జూన్19,ప్రభాతవార్త:



గిరిజన ఆరాధ్య దైవం కోరికలు తీర్చే కొంగుబంగారం పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ వారి సన్నిధిలో ఆలయ కమిటీ చైర్మన్,పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నుండి జోరు వర్షంతో కూడా ఆపకుండా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.సుదీర్ఘ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## అధినేత పవన్ కల్యాణ్ నమ్మకాన్ని నిలబెడతా

### జానపద కళలు- సృజనాత్మకత అకాడమీ చైర్మన్ గంగులయ్య:



పాడేరు,జూన్19,ప్రభాతవార్త:

జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తనపై ఉంచిన విశ్వాసాన్ని సడలనివ్వనని తన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆంధ్రప్రదేశ్ జానపద కళలు- సృజనాత్మకత అకాడమీ చైర్మన్, జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య పేర్కొన్నారు. ఇటీవల చైర్మన్ గంగులయ్య కు సేనా గళం, జనసేన చేరికల కమిటీలో ఆ పార్టీ అధిష్టానం స్థానం కల్పించిన నేపథ్యంలో శుక్రవారం పాడేరు లోని తన పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గంగులయ్య మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో జనసేన జనసేన నిర్మాణానికి, పార్టీ బలోపేతానికి కృషి చేసినందుకు గాను రాష్ట్రస్థాయిలో ఆంధ్రప్రదేశ్ జానపద కళలు సృజనాత్మకత అకాడమీ చైర్మన్ గా స్థానం కల్పించినందుకు గాను, రాష్ట్రస్థాయిలో పార్టీ నిర్మాణానికి తనను కూడా భాగస్వామ్యం చేసినందుకు పవన్ కళ్యాణ్ కి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ వాణి ని వినిపించడంలోనూ , సేన గళంలోనూ తనను సభ్యులుగా చేసినందుకు పవన్ కళ్యాణ్ కి ధన్యవాదాలు తెలియజేశారు. జనసేన పార్టీ ఏదైతే భావజాలంతో ప్రజల మనసును చూరగొన్నదో అదే భావజాలాన్ని, అదే సమైక్యతను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లి జన సైన్యాన్ని పెంచే దిశగా తాను కృషి చేస్తానని చెప్పారు. జనసేన మిగిలిన రాజకీయ పార్టీలకు విభిన్నమైందని, అధికారం కోసం కాకుండా భవిష్యత్ తరాల కోసం పనిచేసే పార్టీ అని తెలియజేసే విషయంలో ముందు వరుసలో ఉంటానని చెప్పుకొచ్చారు. పార్టీ తనపై నమ్మకం ఉంచి జనసేన పార్టీ చేరికల కమిటీలో కూడా తనకు స్థానం కల్పించి గౌరవించిన పవన్ కళ్యాణ్ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆయన ఏదైతే ఆదేశాలను జారీ చేస్తారో వాటిని తూచా తప్పకుండా పాటిస్తూ పార్టీ నిర్మాణం కోసం రాష్ట్రవ్యాప్తంగా జన సైన్యాన్ని పెంచే క్రమానికి తాను కూడా సాయశక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. తనపై ఉంచిన నమ్మకం, పార్టీ నిర్మాణం కోసం పార్టీ వాణిని వినిపించే విషయంలోనూ తాను అర్హుడినని భావించి తనకీ స్థానం ఇచ్చిన అధిష్టానం విశ్వాసాన్ని సడల నివ్వకుండా పవన్ కళ్యాణ్ భావజాలాన్ని విస్తృతంగా తీసుకోవడంలో నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కిట్లంగి పద్మ, మండల పార్టీ అధ్యక్షులు నందోలి మురళీకృష్ణ, జి.మాడుగుల మండల అధ్యక్షులు మాసాడ భీమన్న, జనసేన సీనియర్ నాయకులు సీదరి రామ్మూర్తి , దివ్యలత, రేగం అప్పలకొండ బాబు, మాదల నాగేష్, మజ్జి నాగేష్, ముదువ మౌనిక, వెంకటేశ్వర్లు, రాంబాబు, సింగారపు కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాక్సైట్ తవ్వకాలపై కూటమి కన్ను

### పాడేరు ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షుడు విశ్వేశ్వర రాజు

పాడేరు,జూన్19,ప్రభాతవార్త:



అల్లూరి జిల్లా జీ.కే వీధి మండలం జర్రెల పంచాయితీ గ్రామంలో నిన్న కొంతమంది అధికారులు అక్కడున్న మట్టి సేకరణ చేసి తరలిస్తున్న విషయం తెలుసుకుని స్థానిక ప్రజలు , వైఎస్ఆర్సిపి స్థానిక ప్రజా ప్రతినిధులు నిలదీశారు,ఈ నేపథ్యంలో శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు మీడియా సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గిరిజన ప్రాంతంలో పర్యటించి బహిరంగ సభలో జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేస్తాం బాక్సైట్ జోలికి ఊసే ఎత్తం అని చెప్పి గిరిజన ప్రజలకు మాయ మాటలు చెప్పి, ఈరోజు మూడు పార్టీలతో పొత్తులు పెట్టుకొని కేంద్రంతో జతకలసి ఇక్కడున్న బాక్సైట్ ఖనిజాలు తవ్వడానికి ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు, జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండి ఆనాడు చింతపల్లి వేదికగా బహిరంగ సభలో గిరిజన ప్రాంత ప్రజలకు మాట ఇస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే బాక్సైట్ కి వ్యతిరేకంగా జీవో నంబర్ 97 రద్దు చేసి గిరిజనుల పక్షపాతిగా నిలిస్తే, ఈరోజు కూటమి ప్రభుత్వం చంద్రబాబు అధికారం అడ్డం పెట్టుకొని గిరిజనుల కక్షపాతిగా నిలిచారని అన్నారు, అదే బాక్సైట్ జోలికొస్తే మాత్రం గిరిజన ప్రాంత ప్రజలు ప్రజా సంఘాలు ఉద్యోగ సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం తప్పదని ప్రభుత్వంపై శాసన సభ్యులు హెచ్చరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సీధరి మంగ్లన్న దొరా, నియోజక వర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు శరభ సూర్యనారాయణ, కించురు మాజీ సర్పంచ్ వంతల రాంబాబు, సీనియర్ నాయకులు ముదిలి సత్యనారాయణ, సిరగం దశమూర్తి, పలసి రామారావు, రాజేష్, సోంబాబు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ ఎక్కడ గౌరవించబడుతుందో అక్కడ దేవతలు ఉంటారు




డుంబ్రిగుడ, జూన్ 19 ప్రభాతవార్త:

సమాజంలో స్త్రీని ఎక్కడ గౌరవిస్తే అక్కడ దేవతలు పూజలు అందుకుంటారు అన్న సంస్కృతిని కాపాడుకుందాం అని స్థానిక ఎస్సై ఎల్ సురేష్ ఉద్ఘోదించారు. శుక్రవారం అరకు వారపు సంతలో మహిళా భద్రత మన అందరి బాధ్యత కార్యక్రమంలో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలను గౌరవించి వారి భద్రతకు తోడ్పాటునిద్దామని ఎస్సై సురేష్ పిలుపునిచ్చారు . మహిళల భద్రత మనందరి బాధ్యతగా తీసుకుని వారిని గౌరవించాలని, బాలికలను వేధించడం చట్టరీత్యా నేరమని, అటువంటి వ్యక్తులపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవడానికి పోలీసు శాఖ కట్టుబడి ఉందన్నారు. అనంతరం కిల్లోగుడ ప్రభుత్వ, గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో సమావేశాన్ని నిర్వహించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై సురేష్ సుచించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు కృష్ణకుమారి, సీడీపీవో ఎస్తేరురాణి, తదితరులు పాల్గొన్నారు.

## పోడు పట్టాదారులకు రుణాలు కల్పించాలని వినతి

డుంబ్రిగుడ, జూన్ 19 ప్రభాతవార్త:

కొండపోడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గిరిజనులకు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా రుణాలు కల్పించి వారి వ్యవసాయ అభివృద్ధికి తోడ్పాటునివ్వాలని కోరుతూ ఉమ్మడి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్‌కు వినతిపత్రాన్ని అందజేయడం జరిగిందని పీఏసీఎస్ చైర్మన్ సుబ్బారావు తెలిపారు. అల్లూరి జిల్లా మన్యంలో 11మండలాల్లో ఇప్పటికి శాశ్వత భూములు లేక వేలాది మంది గిరిజనులు కొండపోడు వ్యవసాయంతో జీవనం సాగిస్తున్నారన్నారు. కొండపోడు పట్టాలు కలిగిన గిరిజన రైతులకు బ్యాంకులు రుణాలు కల్పించడం లేదని, కొండపోడు హక్కు పత్రాలు కలిగిన గిరిజన రైతులకు సహకార బ్యాంకు ద్వారా సబ్సీడిపై రుణాలు కల్పించాలని వినతి పత్రంలో పేర్కొవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఆయనతో పీఏసీఎస్ అధ్యక్షులు వెంకటరమణ, రాము, బాబుజీరావు, తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ అర్జీలను గడువులోగా పరిష్కరించాలి : కలెక్టర్

పాడేరు, జూన్19, ప్రభాతవార్త:



సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక( పి జి ఆర్ ఎస్ ) కు 54, రెవెన్యూ క్లినిక్ కు 45 మొత్తం 99 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి.నిశాంతి, జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ , పాడేరు ఐటిడిఏ పివో ఆదిత్య వర్మ, పాడేరు ఆర్డిఓ ఎమ్.భుజంగరావు లతో కలసి సంయుక్తంగా వివిధ మండలాలలోని, గ్రామాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన అత్యవసర ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న నియోజకవర్గాల పరిధిలో 4 మండలంలో ఒక వారం ప్రత్యేక పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.జిల్లా, మండల స్థాయి అధికారుల సమక్షంలో ఒక పిజిఆర్ఎస్ ను, మండల అధికారుల అధ్యక్షతన మండలంలో ప్రతి సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్ ను కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు.జిల్లాలో ప్రతి శుక్రవారం జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి తప్పనిసరిగా జిల్లా అధికారి ఆ శాఖ సమగ్ర సమాచారంతో హాజరుకావాలని అలా హాజరుకాలేని అధికారి ముందుగానే అనుమతి పొందాలని ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ లో అధికారి మాత్రమే ఉండాలి, అర్జీదారుని నమోదు కౌంటర్ దగ్గర కింద స్థాయి శాఖ అధికారి ఉండాలని ఆమె తెలిపారు. స్వీకరించిన ఫిర్యాదులలో అత్యధికంగా రెవెన్యూ కి 45, సర్వ శిక్ష అభియాన్ కు 08, విద్యా శాఖ, రూరల్ వాటర్ సప్లై ఇంజనీరింగ్ కి సంబంధించిన త్రాగునీరు, విద్యుత్ , పౌర సరఫరాలు , పంచాయతీ రాజ్, పిఆర్ ఇంజనీరింగ్, ఎస్ఏంఐ, ఆర్ఓఎఫ్ఆర్,పెన్షన్, రోడ్లు భవనాలు, వైద్య శాఖలకు సంబంధించిన అర్జీలు ఎక్కువగా వచ్చాయి. గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ పిబికె పరిమళ , జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బిఎస్ నంద్, డిఆర్డిఏ పిడి వి. మురళి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి . కృష్ణ మూర్తి నాయక్ , ఆర్ బ్ల్యూఎస్ ఈఈ నాగేశ్వరరావు, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి ఝాన్సీ రామ్ పడాల్, జిల్లా ముఖ్య ప్రణాళికా అధికారి ప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఆర్ వి రమణారావు,ఇతర జిల్లా అధికారులు, తహసిల్దార్లు , తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలలు ప్రారంభమైనప్పటికీ ఇంకా రాని ఉపాధ్యాయుడు

### విద్యార్థుల తీవ్ర ఇబ్బందులు.. పట్టించుకోని అధికారులు



గూడెం కొత్తవీధి, జూన్ 19, (ప్రభాతవార్త):

గొందిపల్లి గ్రామంలో విద్యా సంవత్సరం ప్రారంభమై 10 రోజులు గడుస్తున్నా ఇంతవరకు పాఠశాలకు ఉపాధ్యాయుడు రాకపోవడం పట్ల గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బడి తెరిచిన మొదటి రోజు నుంచే పిల్లలు ఉత్సాహంగా పాఠశాలకు వస్తున్నప్పటికీ, పాఠాలు చెప్పే నాథుడే కరువయ్యాడు. రోజూ పిల్లలు బడికి వచ్చి ఉపాధ్యాయుడి కోసం ఎదురుచూసి ఖాళీగా ఇంటికి తిరిగి వెళ్తున్నారు. దీనివల్ల విద్యార్థుల చదువు పాడవుతోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి, గొందిపల్లి పాఠశాలకు శాశ్వత ఉపాధ్యాయుడిని నియమించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన తహసీల్దార్

గూడెం కొత్త వీధి,జూన్ 19,(ప్రభాతవార్త):



మండలం జీకేవీధి పంచాయతీ పరిధిలోని తీములబంధ గ్రామంలో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర పునర్విమర్శ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని తహసీల్దార్ హెచ్. అన్నాజీరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లతో మాట్లాడి, బీఎల్వో వద్ద నుంచి ఎన్యుమరేషన్ ఫారాలను పొందాలని సూచించారు. వాటిలో సరైన వివరాలను నమోదు చేసి, ప్రస్తుత ఫొటోలతో పాటు తిరిగి బీఎల్వోకు అందజేయాలని కోరారు. తద్వారా వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియ సక్రమంగా పూర్తవుతుందని తెలిపారు.అలాగే అన్ని రాజకీయ పార్టీల బీఎల్ఏలు సహకరించి పారదర్శకమైన, తప్పుల్లేని ఓటరు జాబితా రూపకల్పనకు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. బీఎల్వో దేవిడ్, సూపర్‌వైజర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాడగడ సన్‌రైజ్ వ్యూ పాయింట్ వద్ద యోగా

అరకులోయ, జూన్ 19, ప్రభాతవార్త :



అరకులోయలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన మాడగడ సన్‌రైజ్ వ్యూ పాయింట్ వద్ద నేడు ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన జిల్లా అధికారులందరూ ఉదయం ఐదున్నర గంటలకే హాజరు కావలని ఈ సందర్భంగా అల్లూరి జిల్లా కలెక్టర్ టి. నిశాంతి ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. జిల్లా స్థాయి అధికారులందరూ ప్రభుత్వం సూచించిన నిర్దేశిత డ్రెస్ కోడ్‌తో ఈ యోగా కార్యక్రమానికి సకాలంలో హాజరుకావాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అరకు, మాడగడ , పరిసర ప్రాంతాల ప్రజలు, గ్రామస్తులు, యువత కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనవలసిందిగా కలెక్టర్ కోరారు. యోగ నోడల్ అధికారి పిడి డ్వామా విద్యాసాగర్ ఆహ్వానం పలికారు.

## అపరిశుభ్రతపై హాస్టల్ వార్డెన్లపై పీవో ఆగ్రహం

హుకుంపేట,జూన్, 19;ప్రభాత వార్త:



వసతి గృహాలలో వార్డెన్‌లు అపరిశుభ్రతగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ హెచ్చరించారు.హుకుంపేట మండలం బాకూరు పంచాయతీ బాకూరులో గల జి టి డబ్ల్యూ ఏ బాలురు మరియు బాలికల స్కూల్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో హాస్టల్ నిర్వహణలోని ఘోర వైఫల్యాలు, విద్యార్థులకు నాణ్యత లేని ఆహారాన్ని అందిస్తున్న ఉదంతాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పిల్లలకు నాణ్యతతో కూడిన భోజనం ఏర్పాటు చేయాలని సూచించారు. వసతి గృహంలోని వంటగది, స్టోర్ రూమ్‌లను పరిశీలించి, అక్కడ నేలపై కుళ్ళిపోయి, పాడైపోయిన టమోటాలు, నాణ్యత లేని కూరగాయలను నిల్వ ఉంచడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "పాడైపోయిన భాగాలను తీసేసి వండుతాం" అని సిబ్బంది చెప్పిన సమాధానంపై ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి మండిపడ్డారు. ఇలాంటి కుళ్ళిన ఆహారాన్ని మీ స్వంత పిల్లలకు పెడతారా? అని సిబ్బందిని నిలదీశారు. ఇక్కడ చదువుకుంటూ హాస్టల్లో ఉంటున్న 90 మందికి పైగా విద్యార్థుల ఆరోగ్యంతో ఆడుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. మరుసటి రోజున వచ్చినప్పుడు మరలా తనిఖీల్లో ఇలాంటివి గుర్తించిన, పిల్లలకు నాణ్యమైన భోజనం పెట్టినట్లు తెలిసిన సంబంధిత హెచ్ఎం వార్డెన్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. హాస్టల్ పరిసర ప్రాంతాలు అపరిశుభ్ర వాతావరణం, కూరగాయలు, ఆలుగడ్డలు, ఆనపకాయలను ఎలాంటి భద్రత లేకుండా నేలపైనే పడేసి ఉంచారు. గాలి వెలుతురు లేని గదుల్లో వీటిని ఉంచడం వల్ల కూరగాయలు మరింత త్వరగా కుళ్ళిపోతున్నాయని,విద్యుత్ ప్రమాదాలు, స్టోర్ రూమ్ గోడలపై విద్యుత్ మీటర్ల పక్కనే ప్రమాదకరంగా వైర్లు వేలాడుతున్నాయి. ఇది ఏ క్షణంలోనైనా పెద్ద ప్రమాదానికి దారితీసేలా ఉందని, వీటిని వెంటనే రిపేర్ చేయించాలని ఆదేశించారు.కనీస సదుపాయాల లేకుండా విద్యార్థులు వరండాలో నేలపై కూర్చుని భోజనం చేస్తున్న పరిస్థితి చూచి చలించి పోయారు, తాగునీటి సౌకర్యాల వద్ద మరింత పరిశుభ్రత పాటించాల్సిన అవసరం ఉందని హాస్టల్ అధికారులను తెలిపారు. నెక్స్ట్ టైం వచ్చినప్పుడు ఇలాంటివి గుర్తిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటుందని హెచ్చరించారు బాలబాలికలకు సంబంధించిన ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్‌లు, అధ్యాపకులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 24న పాడేరు డిగ్రీ కాలేజీలో మెగా జాబ్ మేళా

పాడేరు,జూన్19,ప్రభాతవార్త:



అర్హత కలిగిన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ఈ నెల 24వ తేదీ (బుధవారం) పాడేరులో భారీ "మెగా జాబ్ మేళా" నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ టి. నిశాంతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కంపెనీల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.కార్యక్రమం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాడేరులో ఈ నెల 24వ తేదీ బుధవారం. ఉదయం పది గంటల నుండి. మధ్యాహ్నం మూడు గంటల వరకు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, ఇందులో పాల్గొంటున్న కంపెనీలు సుమారు 13 ప్రముఖ కంపెనీలు ఈ మేళాలో పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయని,ఎంపిక విధానం నేరుగా వాక్-ఇన్ ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక ప్రక్రియ ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ, రెవిన్యూ డివిజనల్ అధికారి భుజంగరావు, స్కిల్ డెవలప్మెంట్ అధికారి జి. ప్రశాంత్ కుమార్, జిల్లా ఎన్సిసి మండల అధికారి జి గౌరీ శంకర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బాక్సైట్ రహస్య సర్వే పై సీఎం వెంటనే ప్రకటన చేయాలి



### ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్

అరకులోయ, జూన్ 19, ప్రభాతవార్త :

అల్లూరి జిల్లా , జికెవీధి మండలం జారెల ప్రాంతంలో రహస్య బాక్సైట్ సర్వే, ఆదివాసి ప్రజల హక్కులపై దాడి చేయడమేనని ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ కార్యవర్గ సభ్యులు పి. అప్పల నరస అన్నారు.అరకులోయ లో శుక్రవారం ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన కార్యక్రమం జరిగింది. గిరిజన సంఘం కార్యాలయం నుండి ప్రధాన రహదారి మీదుగా ప్రదర్శన సాగింది. అనంతరం జరిగిన నిరసన సభ వద్ద ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ కార్యవర్గ సభ్యులు పి. అప్పల నరస మాట్లాడుతూ జికెవీధి మండలం జారెల ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు రహస్యంగా బాక్సైట్ నమూనాలు సేకరిస్తున్న విషయం తెలిసి స్థానిక ఆదివాసి ప్రజలు తీవ్ర భయభ్రాంతికి గురవుతున్నారన్నారు. ఇటీవల ఒక సర్వే బృందాన్ని స్థానికులు అడ్డుకోవడం జరిగిందని, ఇది కేవలం ఒక సంఘటన మాత్రమే కాదని, కేంద్రం-రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీలతో చేసుకున్న చీకటి ఒప్పందాల ఫలితమని అన్నారు. ఆదివాసి ప్రాంతాల్లో గ్రామసభల అనుమతి లేకుండా, ఆదివాసి హక్కుల చట్టం (పేసా ), ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ ( ఎఫ్ ఆర్ ఏ ) వంటి రాజ్యాంగ హక్కులను ధిక్కరించి రహస్యంగా సర్వే చేపట్టడం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. బాక్సైట్ ప్రాంతాల్లో జిల్లా అధికార యంత్రాంగం అక్రమ కార్యకలాపాలకు అనుమతులు ఇస్తున్నట్లు సమాచారం వెలుగులోకి వస్తోందని పేర్కొన్నారు. గ్రామసభల నిర్ణయాలను, ఆదివాసి మనోభావాలను పూర్తిగా విస్మరించడం దారుణమని, రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే బాక్సైట్ రహస్య సర్వే అంశంపై స్పష్టమైన, అధికారిక ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. జారెల, జీ కె వీధి మండలం ప్రాంతాల్లో జరుగుతున్న రహస్య బాక్సైట్ నమూనా సేకరణపై వెంటనే స్వతంత్ర విచారణ జరపాలన్నారు రహస్య సర్వే చేస్తున్న వారిపై ఎట్రా సిటీకేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ రహస్య సర్వే నిర్వహిస్తున్న వారికి అనుమతించిన అధికారులను తక్షణమే బదిలీ చేయాలన్నారు. ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం అధికారులు పని చేయకుండా కార్పొరేట్ కంపెనీల కోసం ఆదివాసులకు వ్యతిరేకంగా జిల్లా అధికారులు పనిచేయడం ఆదివాసులకు ద్రోహం చేయడమేనని అన్నారు. 1బై 70 చట్టాన్ని అటవీ హక్కుల చట్టాన్ని ఉల్లంగించడం ప్రభుత్వానికి తగదన్నారు. ఆదివాసి ప్రజల భూములు, అడవులు, వనరులు వారి హక్కు. వీటిని కార్పొరేట్ లాభాల కోసం ధ్వంసం చేసే ప్రయత్నాలను ఆదివాసీ సమాజం సహించదని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆదివాసి ప్రజల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు సాగిన ధర్మాన పడాల్, అరకు మండల కార్యదర్శి బుజ్జిబాబు, జిల్లా నాయకులు సూర్యనారాయణ, బాలయ్య, జగన్నాథం, గంగాధరం సోమల చిట్టిబాబు కిల్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## బాక్సైట్ తవ్వకాల జోలికొస్తే గిరిజనులంతా ఐక్యంగా తిప్పికొడతాం

### జర్రెల పేసా గ్రామసభలో మాదిరి చంటిబాబు హెచ్చరిక

గూడెంకొత్తవీధి, జూన్ 19 (ప్రభాతవార్త):



మండలం జర్రెల పంచాయతీ కేంద్రంలో బాక్సైట్ తవ్వకా లకు వ్యతిరేకంగా నిర్వహించిన పేసా గ్రామసభ, అఖిలపక్ష సమావేశంలో నాయకులు గిరిజన హక్కుల పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మండల పేసా ప్రధాన కార్యదర్శి మాదిరి చంటిబాబు మాట్లాడుతూ బాక్సైట్ తవ్వకాల జోలికొస్తే గిరిజనులంతా ఐక్యంగా వాటిని తిప్పికొడతామని హెచ్చరించారు. గిరిజనుల సహజ సంపదను దోచుకోవడానికి ఎవరైనా ప్రయత్నిస్తే ఆదివాసీ యువత ముందుండి పోరాడాలని, గిరిజన హక్కులు, చట్టాలు, సంపదను పరిరక్షించుకోవడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.పేసా గ్రామసభ తీర్మానం లేకుండా ఎక్కడా మైనింగ్ కార్యకలాపాలు చేపట్టడానికి వీల్లేదని, బాక్సైట్ నమూనాలు సేకరించేందుకు కూడా ఎవరికి అనుమతి లేదని స్పష్టం చేశారు. గ్రామసభ నిర్ణయాలను ఉల్లంఘించే చర్యలను గిరిజనులు సహించబోరని అన్నారు. పేసా మండల గౌరవ అధ్యక్షుడు గొర్లె వీరవెంకట్ మాట్లాడుతూ, మండలంలోని అన్ని సెగ్మెంట్ల పేసా ఉపాధ్యక్షులు, కార్యదర్శులతో కలిసి త్వరలోనే జర్రెలలో మరో విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బాక్సైట్ తవ్వకాలకు అనుమతి ఇవ్వబోమని స్పష్టం చేశారు. గిరిజనుల హక్కులు, పర్యావరణ పరిరక్షణ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని నాయకులు పేర్కొన్నారు.

## బ్యాంకులకు దీటుగా పోస్టాఫీసులు పనిచేయాలి

గూడెం కొత్తవీధి, జూన్ 19, (ప్రభాతవార్త):



స్థానిక మండల కార్యాలయ సమావేశ ప్రాంగణంలో గూడెం, సీలేరు, చింతపల్లి ప్రాంతాలకు చెందిన బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు (బీపీఎంలు), అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు (ఏబీపీఎంలు)తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పోస్టల్ సబ్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ బి.దివాకర్ మూర్తి హాజరై పోస్టల్ శాఖ పనితీరు, సేవల విస్తరణ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే అంశాలపై దిశానిర్దేశం చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్) కింద లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ అయిన వెంటనే వారికి చెల్లింపులు అందేలా చర్యలు తీసుకోవాలని పోస్టల్ సిబ్బందికి సూచించారు. ప్రస్తుతం పోస్టాఫీసులు కేవలం ఉత్తరాల పంపిణీ కేంద్రాలుగానే కాకుండా పూర్తి స్థాయి ఆర్థిక సేవా కేంద్రాలుగా మారాయని పేర్కొన్నారు. అందువల్ల బ్యాంకులకు సమానంగా సేవలందిస్తూ గ్రామీణ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేందుకు కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. గ్రామీణ ప్రజలకు అందిస్తున్న రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (ఆర్పిఎల్ఐ), పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (పి.ఎల్.ఐ) పథకాల గురించి విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామీణ ప్రజల్లో పోస్టాఫీస్ పొదుపు పథకాల వినియోగాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ఆర్డీ ,ఎస్.బీ,సుకన్య సమృద్ధి యోజన,టీడీ వంటి పథకాలలో ఎక్కువ సంఖ్యలో ఖాతాలు ప్రారంభించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలు అందుబాటులో లేని చోట పోస్టాఫీసులు ప్రజలకు ఆర్థిక సేవల కేంద్రాలుగా నిలుస్తున్నాయని సమావేశంలో పేర్కొన్నారు. పోస్టాఫీసులు ఆధునిక బ్యాంకింగ్ సేవలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రతి గ్రామంలో పోస్టల్ ఆర్థిక సేవలను విస్తరించి ప్రజలకు సులభమైన, నమ్మకమైన సేవలను అందించడమే ప్రధాన లక్ష్యమని సమావేశంలో స్పష్టం చేశారు.

## ఎడ్లగెడ్డ వంతెనను ప్రారంభించిన వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ప్రగడ నాగేశ్వరరావు



ఎలమంచిలి, జూన్ 19, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని రామారాయుడు పాలెం ఎడ్లగెడ్డ వద్ద వీఎంఆర్‌డీఏ 40 లక్షలతో నిర్మించిన వంతెనను వీఎంఆర్డీఏ చైర్మన్ వెంకట ప్రణవ్ గోపాల్, ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్, రాష్ట్ర రోడ్లు భవనాల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ ప్రారంభించారు. ఈ సందర్భంగా రామారాయుడుపాలెం గ్రామం చెందిన ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా కష్టాలు పడుతున్నామని, వర్షాలు వస్తే ఈ ఎడ్లగెడ్డ పైనుంచి నీరు ప్రవాహం తీవ్రంగా ఉంటుందని దీనివల్ల గతంలో ఒకరు చనిపోయారు అని కూడా గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం వంతెన నిర్మించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజాన శేషు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొర్లె బాబురావు, పిఏసిఎస్ చైర్మన్ గోపి, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, కర్రి ఝాన్సీ, లాలం సోమినాయుడు, లంకా ఉదయ్, బెజవాడ మణిబాబు, పి.శ్రీనివాసరావు, శ్రీను, కెఎస్ సతీష్, గణేష్, రాగూర్, లోవరాజు, కూటమి నాయకులు కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే కొణతాల

అనకాపల్లి జూన్ 19, ప్రభాతవార్త



మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ శుక్రవారం వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమైన వరి విత్తనాలు, యూరియా ఎరువులు ఇతర వ్యవసాయ ఇన్‌పుట్లు ఎలాంటి కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని, నియోజకవర్గంలోని ప్రతి రైతుకు సకాలంలో చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాల ద్వారా రైతుల ఖాతాల్లో నేరుగా ఆర్థిక సహాయం జమ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.5,000, ప్రధానమంత్రి కిసాన్ పథకం కింద రూ.2,000, మొత్తంగా రూ.7,000 చొప్పున రైతుల ఖాతాల్లో ఈ నెల 20న జమ కానున్నాయని పేర్కొన్నారు. అనకాపల్లి నియోజకవర్గంలో సుమారు 22,202 మంది రైతు సోదరులకు రూ.14.47 కోట్ల ఆర్థిక సహాయం వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో అనకాపల్లి సబ్ డివిజనల్ వ్యవసాయ సహాయ సంచాలకురాలు కొమ్మూరు ధనలక్ష్మి, కశింకోట మండల వ్యవసాయ అధికారులు స్వప్న, శ్రీ రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గా మల్లేశ్వర స్వామి కళ్యాణం



అనకాపల్లి, జూన్ 19, ప్రభాతవార్త

స్థానిక గవరపాలెం శతకం పట్టు శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో నవమి వార్షికోత్సవం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కే హరినారాయణ, కే శివకేశవ ఉదయగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆలయ నవమి వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఆలయ శాశ్వత చైర్మన్, నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు భాగ్యలక్ష్మి దంపతుల సౌజన్యంతో కళ్యాణం సందర్భంగా అమ్మవారిని అర్ధనారీశ్వరిగా అలంకరణ చేశారు. ఉత్సవ విగ్రహాలకు మంగళ స్నానాలు చేయించారు. అనంతరం ఆలయం వద్ద శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి కళ్యాణం అశేష భక్తులతో ఘనంగా జరిగింది. ఈ కళ్యాణంలో పెంటకోట వరాహ వెంకట సన్యాసినాయుడు శాంతి, యల్లపు నాయుడు అనుపమ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ భీమర శెట్టి వరాహ నూకరాజు, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, శ్రీ గౌరీపరమేశ్వరుల కమిటీ సభ్యులు, శ్రీ మరిడి మాంబ కమిటీ సభ్యులు, శ్రీ గౌరీ పరమేశ్వరి ప్రజాటెంట్ హౌస్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కొణతాలను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంఈఓ కాశి

అనకాపల్లి జూన్ 19, ప్రభాతవార్త



స్థానిక శాసన సభ్యులు కొణతాల రామకృష్ణను శుక్రవారం అనకాపల్లి మండల రెండో విద్యా శాఖాధికారిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బీకేవీ విశ్వేశ్వరరావు శుక్రవారం ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలం, పట్టణ పరిధి లోని పాఠశాలలు, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కొణతాల ఎంఈఓ కాశీని కోరారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం అర్హులందరికీ వర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులు ఎవరూ పథకం వర్తించ లేదని కార్యాలయాలు చుట్టూ తిరిగే పరిస్థితులు తీసుకురావద్దన్నారు. అందుకు అవసరమైతే అధికారులతో కూడా తాను మాట్లాడతానన్నారు. సీఆర్పీలు పాల్గొన్నారు.

## హోం మంత్రి అనితను కలిసిన రాజయ్యపేట కూటమి నాయకులు



నక్కపల్లి, ప్రభాతవార్త

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితను మండలంలోని రాజయ్యపేట గ్రామానికి చెందిన మత్స్యకార కూటమి నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్నో సంవత్సరాలుగా మత్స్యకార గ్రామాల కలగా ఉన్న బోయపాడు తీరంలో మంజూరైన మినీ జెట్టి నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని హోం మంత్రిని కోరారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రాజయ్యపేట మత్స్యకార గ్రామానికి మినీ జెట్టిని మంజూరు చేసినందుకు హోం మంత్రి అనితకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మినీ జెట్టి నిర్మాణం పూర్తయితే స్థానిక మత్స్యకారులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, అందువల్ల పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన హోం మంత్రి అనిత ఈ నెల 22 నుంచి 25వ తేదీల మధ్య సంబంధిత శాఖ మంత్రితో సంప్రదించి మినీ జెట్టి నిర్మాణ పనులకు శంకుస్థాపన నిర్వహించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కలసిన వారిలో ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, రాజయ్యపేట టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి కోదండరావు (బుజ్జి), ఐటీడీపీ అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడు మడదా రాంబాబు, టీడీపీ నాయకుడు చోడిపల్లి అప్పలరాజు, పిక్కి కొండ, పిక్కి తాతలు తదితరులు పాల్గొన్నారు.

## హోం మంత్రి అనితను సత్కరించిన జనసేన నాయకులు

నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్ నాయకత్వంలో అనితమ్మకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. కలసిన వారిలో జనసేన నాయకులు పాము గణేష్, ఎలమంచిలి చంద్రరావుతో పాటు పలువురున్నారు.

## ప్రతి ఓటు కీలకమే సర్ సర్వేలో తహశీల్దార్ వి.శ్రీనివాసరావు



గొలుగొండ జూన్ 19, ప్రభాతవార్త

ప్రస్తుతం మండలంలో జరుగుతున్న సమగ్ర ఇంటెన్షన్ రివ్యూ ఎంతో కీలకమని ఈ సర్వేలో ప్రతి ఓటు కీలకంగా భావించి సర్వే నిర్వహించాలని తహశీల్దార్ వి శ్రీనివాసరావు అన్నారు. చీడిగుమ్మల నిర్వహిస్తున్న సర్ సర్వేను తహశీల్దార్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2002 వాటర్ లిస్ట్ ఆధారం గా జరుగుతున్న ఈ సర్వేలో ప్రతి ఓటు కీలకంగా భావించి సర్వే నిర్వహించాలన్నారు. ఎక్కడ తప్పిదాలు దొరలకుండా వాటర్ యొక్క వివరాలు నమోదు చేయాలని అన్నారు. ఎన్నికల కమిషన్ ద్వారా మంజూరైన పత్రాలను ప్రతి ఓటర్‌కు చేర్చి వారి వివరాలను నమోదు చేసి తగిన పత్రాలు జతపరిచి తిరిగి పొందాలన్నారు. ఈ సర్వే మరింత వేగంగా జరిగింది మండలంలో 54 పోలింగ్ బూత్‌లో నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలన్నారు. సర్వేలో మరణించిన ఓట్లు గుర్తించడం, ఓటర్ ధ్రువీకరణ పూర్తి చేయడం, అనార్హత ఓట్లు తొలగించడం, కొత్త ఓట్లు చేర్చడం స్పెషల్ ఇంటెన్షన్ రివిజన్లో ముఖ్య ఉద్దేశంగా చెప్పారు. కార్యక్రమంలో పోలింగ్ బూత్ సిబ్బంది, విఆర్ఓ శ్రీనివాసరావు సహాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల మంచి వినతులు స్వీకరించిన హోంమంత్రి అనిత

(నక్కపల్లి/అడ్డు రోడ్డు, ప్రభాతవార్త)



నక్కపల్లిలోని హోంమంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా హోంమంత్రి ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. ప్రతి వినతిని శ్రద్ధగా పరిశీలించిన ఆమె, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించగా, మరికొన్ని అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. ఆమెతోపాటు నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ఉన్నారు.

## హాకీ క్రీడాకారిణి గీతాశ్రీని అభినందించిన శాప్ డైరెక్టర్, డిఎస్‌డిఓ

(నక్కపల్లి ,ప్రభాతవార్త)



ఇటీవల జపాన్ లో జరిగిన ఉమేన్స్ అండర్ 18 హాకీ ఆసియా కప్ పోటీల్లో భారత జట్టుకు ప్రాతి నిధ్యం వహించి జట్టుకు కాశీస్య పతకం సాధించిన నమ్మి గీతాశ్రీని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్ పీబి వి ఎస్ ఎన్ బుచ్చిరాజు, జిల్లా క్రీడాప్రాధికార సంస్థ అధికారిణి పూజారి శైలజ,అనకాపల్లి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా నక్కపల్లి మారుమూల గ్రామానికి చెందిన బిడ్డ గీతాశ్రీ భవిష్యత్తులో అనేక విజయాలు పొందాలని ఆకాంక్షిస్తూ శాప్ డైరెక్టర్ బుచ్చి రాజు తమ సొంత నిధులు నుండి 50,000 రూపాయలు నగదును ప్రోత్సాహంగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టిలో మాణిక్యం గీతాశ్రీ అని, ఇటువంటి క్రీడాకారులు దేశానికి చాలా అవసరం అని ప్రపంచ స్థాయిలో మన క్రీడాకారిణి జపాన్‌లో రాణించడం అభినందనీయం అన్నారు. ఇలాంటి క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్న సూరిబాబు, రాంబాబు లను అభినందిస్తున్నామని తెలిపారు. గీతాశ్రీకి ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.జిల్లా స్పోర్ట్స్ అధికారులు, సీనియర్ క్రీడాకారులు గాజులు రామచంద్ర రావు, కేవన్ వి సత్య నారాయణ, బియస్ హాకీ కార్యదర్శి కొల్నాటి తాతాజీ, కోచ్‌లు రమేష్, రహమాన్, రంజిత్, గీతాశ్రీ తల్లిదండ్రులు, పాల్గొన్నారు.



## నేడు వైకాపాకి చెందిన బిఎల్‌ఏలకు శిక్షణ

నక్కపల్లి, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ నక్కపల్లి మండల పార్టీ ఆధ్వర్యంలో మండలం ముఖ్య నాయకులకు, బిఎల్‌ఏలకు మాజీ శాసనసభ్యులు, పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు ఆధ్వర్యంలో బిఎల్‌ఎలకు, నాయకులకు ఈ శిక్షణా కార్యక్రమం ఉంటుందని మండల పార్టీ అధ్యక్షులు గొర్ల గోవిందు ప్రకటనలో తెలిపారు. నక్కపల్లి పార్టీ కార్యాలయం వద్ద శనివారం మధ్యాహ్నం జరిగే ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా పరిశీలకులు మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు, రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ పాల్గొంటారని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## డ్వాక్రా మహిళలకు చెక్కులు పంపిణీ

నక్కపల్లి, ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం విజయోత్సవ సభలో హోం మంత్రి వంగలపూడి అనిత చేతులు మీదగా ప్రభుత్వం ఏర్పడిన ఈ రెండు సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలో సమకూర్చిన బ్యాంకు లింకేజి, స్త్రీనిధి, ఉన్నతి, ఎస్సీ ఎస్టీలకు వడ్డీ లేని రుణాలు, సామాజిక పెట్టుబడి నిధి, సీడ్ క్యాపిటల్ ఋణాలు మొత్తానికి 8251 గ్రూపులకు గాను,82,512 మంది డ్వాక్రా సంఘాలు సభ్యులు కి,746 కోట్ల రూపాయలు చెక్కు ఏపీఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహిళలకు అందజేశారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాతబాబు, నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, గింజల లక్ష్మణ రావు, అమలకంటి అబద్ధం, చింతెలపు పద్దు జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు ఉన్నారు.

## ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి :ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

అనకాపల్లి జూన్ 19 : (ప్రభాత వార్త)



అనకాపల్లి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం పరిపాలనా అంశాలపై సిపిపి పి.యు కార్యాలయం నందు శుక్రవారం అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి పలు కీలక అంశాలపై మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ చర్చించారు. మైనింగ్ గ్రామాల్లో సీఎస్ఆర్ నిధులతో మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యార్థులకు విద్యా సహాయం, పరిశుభ్రత కార్యక్రమాల అమలుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించినట్లు తెలిపారు. అలాగే ఎన్‌టీఆర్ ఆసుపత్రి--కిమ్స్ భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న వారాంత వైద్య స్క్రీనింగ్ పరీక్షలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పి4 కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేసేందుకు మార్గదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) పనితీరును సమీక్షించి, పెండింగ్, పునఃప్రారంభమైన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం, సంక్షేమ ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయడం తమ లక్ష్యమని కొణతాల రామకృష్ణ పేర్కొన్నారు.

## ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలి

### పట్టణంలోని పలు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కొణతాల

అనకాపల్లి జూన్ 19, ప్రభాతవార్త



ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో అందించేందుకు కృషి చేస్తున్నామని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొలతల రామకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, వీఎంఆర్‌డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథంతో కలిసి అనకాపల్లి మండలం కొత్తూరు పంచాయతీ పరిధిలో నూతనంగా మంజూరైన పార్క్ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పార్క్‌ను అత్యాధునిక సౌకర్యాలతో, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని అధికారులకు సూచనలు చేశారు. ముఖ్యంగా వాకింగ్ ట్రాక్, సైకిల్ ట్రాక్, ఆకర్షణీయమైన గ్రీనరీ, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించే విధంగా సమగ్ర ప్రణాళికతో పనులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం అనకాపల్లి పట్టణంలోని రావుగోపాలరావు కళా కేంద్రంను సందర్శించి, త్వరలో జరగనున్న ప్రారంభోత్సవానికి సంబంధించి పూర్తయిన పనులను పరిశీలించారు. కళా, సాంస్కృతిక కార్యక్రమాలకు కేంద్రంగా నిలిచే ఈ భవనాన్ని ప్రజలకు త్వరలో అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన ఏర్పాట్లను సమీక్షించారు. అలాగే ఎన్‌హెచ్-5 వైజాగ్ బైపాస్ రింగ్ సమీపంలో పార్కు అభివృద్ధికి అనుకూలమైన ప్రదేశాన్ని పరిశీలించి, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని అధికారులకు సూచించారు. అనకాపల్లి నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, వినోద వనరులు అందించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఈ సందర్భంగా కొణతాల రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్‌డీఏ అధికారులు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ వైభవవెంకటేశ్వర స్వామి వారి ఆలయ గర్భగుడిలోకి ఏసీ వితరణ

ఎస్.రాయవరం, జూన్ 19, ప్రభాతవార్త



మండల కేంద్రమైన ఎస్ రాయవరం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ వైభవ్ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ గర్భగుడి లోనికి వాకపాడు గ్రామ వాస్తవ్యులు పిట్ల నాయుడు,నాగలక్ష్మి దంపతులు వీరి కుమారులు స్వామి, నాగేష్, కోడళ్ళు కరిష్మా, బిందు మనవళ్లు తనుశ్రీ, తనుశ్రీ నాయుడు పండితులు చక్రవర్తి చేతుల మీదుగా అందజేశారు . ఈ సందర్భంగా పండితులు చక్రవర్తి మాట్లాడుతూ వీరిని,వీరి కుటుంబాన్ని శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామివారు, అష్టైశ్వర్యాలు, భోగభాగ్యాలు ఇచ్చి కాపాడాలని ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దాడిశెట్టి సురేష్ భద్ర రావు తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా రాజకీయాల్లో 'ఎంవిఆర్' ప్రభంజనం

### రికార్డు టైంలో 10 వేల సభ్యత్వాలు

అనకాపల్లి, జూన్ 19, ప్రభాతవార్త



ఎలాంటి పదవులనూ ఆశించకుండా కేవలం ప్రజా సేవనే పరమావధిగా, భారతీయ జనతా పార్టీ బలోపేతమే ఏకైక లక్ష్యంగా ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్) దూసుకుపోతున్నారు. ఆయన బిజెపి గూటికి చేరిన కొద్ది రోజుల్లోనే జిల్లా వ్యాప్తంగా రాజకీయ సమీకరణాలు వేగంగా మారిపోతున్నాయి. ఎంవిఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ జిల్లావ్యాప్తంగా ఉన్న ఎందరో బీజేపీ నేతలు, కార్యకర్తలు ఇప్పుడు ఆయన బాటలోనే నడుస్తున్నారు. ఎంవిఆర్ పార్టీలో చేరిన అతి తక్కువ కాలంలోనే ఊహించని రీతిలో సభ్యత్వ నమోదును పరుగులు పెట్టించారు. అత్యంత వేగంగా, రికార్డు స్థాయిలో సుమారు 10,000 మందికి పైగా బిజెపి సభ్యత్వాలను నమోదు చేయించి రికార్డు సృష్టించారు. ఆయనకున్న అపారమైన ప్రజాదరణ, జనంతో ఉన్న అనుబంధమే ఇంత తక్కువ టైంలో ఈ స్థాయి విజయానికి కారణమని రాజకీయ విశ్లేషకుల అంటున్నారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల పరిధిలోని ప్రజలకు, అభిమానులకు, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ఒక కొండంత అండగా నిలుస్తోంది 'ఎంవి ఆర్' కార్యాలయం. ఇక్కడికి వచ్చే ప్రతి ఒక్కరికీ ధైర్యాన్ని, భరోసాను కల్పించడం ఈ కార్యాలయం ప్రత్యేకత అంటూ అభిమానులు కితాబు ఇస్తున్నారు. ఎవరికైనా ఏదైనా కష్టం వచ్చినా, ఆపద సంభవించినా ఆ సమాచారం ఎం వి ఆర్ దృష్టికి వెళ్లడమే ఆలస్యం.. ఆయన తక్షణమే స్పందిస్తారు. స్వయంగా వెళ్లి బాధితులను పరామర్శించడమే కాకుండా, తన వంతుగా తోచిన ఆర్థిక, నైతిక సహాయాన్ని అందించి ఆదుకోవడంలో ఆయన ఎప్పుడూ ముందే ఉంటారని ఆయన సన్నిహి తులు చెబుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా తన సొంత ఖర్చులతో భక్తుల కోసం ఏర్పాటు చేస్తున్న తీర్థయాత్రల సదుపాయం, నేటికీ ఎక్కడా ఆపకుండా నిరంతరాయంగా కొనసాగుతోంది. ఎంతో మంది పేదలు, వృద్ధులకు ఉచితంగా దైవదర్శనం కల్పిస్తూ వారి గుండెల్లో దేవుడిలా నిలుస్తున్నారని ఆయన శ్రేయోభిలాషులు చెప్పుకుంటున్నారు. ఏనాడూ ఏ పదవిని ఆశించకుండా, కేవలం పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి బిజెపిని అట్టడుగు స్థాయి నుండి బలోపేతం చేయడమే ధ్యేయంగా ఎం వి ఆర్ ముందుకు సాగుతున్నారు. ఆడంబరాలకు పోకుండా, నిస్వార్థంగా ప్రజల్లో ఉంటూ సేవ చేస్తున్న ఎం వి ఆర్ లాంటి నాయకుడి వెనుక నడవడానికి జిల్లావ్యాప్తంగా ప్రజలు, బీజేపీ శ్రేణులు స్వచ్ఛందంగా తరలివస్తున్నారు. రాబోయే రోజుల్లో ఆయన నేతృత్వంలో పార్టీ మరిన్ని సంచలన విజయాలను నమోదు చేయడం ఖాయంగా కనిపిస్తోంది. ఆయన బాటలకు మడుగులు ఒత్తుతూ, ఆయన మాటలకు ఊతమిస్తూ.. ఆయన వెంట ఉండేందుకు ఎంతోమంది తహతహ లాడుతున్నారు.

## విపత్తు నిర్వహణపై ప్రత్యేక అవగాహన సదస్సు..



ఎలమంచిలి, జూన్ 19, ప్రభాతవార్త

రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని సోమలింగపాలెం గ్రామంలో విపత్తు నిర్వహణపై ప్రత్యేక అవగాహన, కార్యక్రమాన్ని నిర్వహించారు. తాసిల్దార్ వరహాలరావు, ఇంచార్జ్ ఎంపీడీవో దీపికలు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం, తుఫానులు, ఇతర ప్రకృతి విపత్తుల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టాలను వీలైనంత వరకు నివారించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో ఏ విధంగా వ్యవహరించాలో వివరించారు. తుఫానుకు ముందస్తు హెచ్చరికలను గమనిస్తూ సురక్షిత ప్రాంతాలకు మారడం, తుఫాను సమయంలో ఇళ్లలోనే సురక్షితంగా ఉండటం, విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండటం, తుఫాను తగ్గిన తర్వాత ప్రభుత్వ సూచనలు పాటించాలని అన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవడం. విపత్తుల సమయంలో చిక్కుకుపోయిన ప్రజలను సురక్షితంగా రక్షించడానికి ఉపయోగించే అత్యాధునిక రక్షణ పరికరాలను విపత్తు ప్రతిస్పందన దళం ఈ సందర్భంగా ప్రదర్శించారు. అత్యవసర పరిస్థితుల్లో వాటిని ఎలా ఉపయోగించాలో ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. ప్రమాదవశాత్తు ఎక్కడైనా మంటలు చెలరేగితే వాటిని ఎలా అదుపు చేయాలో, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సిబ్బంది ప్రత్యక్షంగా (లైవ్ డెమో) చేసి చూపించారు. ప్రజల్లో విపత్తులపై పూర్తి అవగాహన కల్పించడమే ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రజలను చైతన్యపరచడానికి ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ డిఆర్ఎఫ్ ఆర్ఐ టి రామకృష్ణ, ఆర్ఎస్ఐ టి జగదీశ్వర్ రావు, సిబ్బంది, అగ్నిమాపక శాఖ అధికారి రాంబాబు, సిబ్బంది, మున్సిపల్ అధికారులు, విపత్తు నిర్వహణ దళ సిబ్బంది, కూటమి నాయకులు కర్రి శివ, కర్రీ ఝాన్సీ, గోపి, పాఠశాల విద్యార్థులు, స్థానిక గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో చెత్త తొలగింపు

**వార్త ప్రభావం**




ఎలమంచిలి, జూన్ 19, ప్రభాతవార్త

ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర..పరిశుభ్రత ఎక్కడ.. వార్త ప్రచురణ అవడంతో కార్యాలయంలోని అధికారులు సిబ్బంది స్పందించి శుక్రవారం కార్యాలయ ఆవరణలో చెత్తను తొలగించి పరిశుభ్రతతో ఉంచారు. నిత్యం ఇలాగే ఉండేటట్లు చూస్తామని అధికారులు తెలిపారు.

## ఎమ్మెల్యే విజయ్‌కుమార్ చొరవతో కొండకర్ల ఆవకు కొత్త వెలుగు

### పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా వేగంగా చర్యలు



అచ్చుతాపురం, జూన్ 19, ప్రభాతవార్త

అచ్చుతాపురం యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ ప్రత్యేక చొరవతో అచ్యుతాపురం మండలం కొండకర్ల ఆవ పర్యాటక అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. ప్రకృతి అందాలకు నిలయమైన కొండకర్ల ఆవను రాష్ట్రస్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోటు షికారును వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్, ఎమ్మెల్యే విజయ్‌కుమార్, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్, మున్సిపల్ కమిషనర్‌తో పాటు పలువురు అధికారులు సందర్శించి బోటు షికారులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్‌కుమార్ మాట్లాడుతూ కొండకర్ల ఆవ సహజసిద్ధమైన అందాలతో విశాఖ జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు పొందే సామర్థ్యం కలిగిన ప్రాంత మన్నారు. ప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభము చేయగా భవిష్యత్తులో మరిన్ని పర్యాటక సదుపాయాలు, వినోద కార్యక్రమాలు, సందర్శకులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు. కొండకర్ల ఆవ అభివృద్ధి ద్వారా ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు వస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రజలు కూడా ఎమ్మెల్యే విజయ్‌కుమార్ కృషిని అభినందిస్తూ, కొండకర్ల ఆవను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నాలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## చోడవరంలో రేపు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

చోడవరం, జూన్ 19, ప్రభాతవార్త:



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈనెల 21వ తేదీ ఉదయం చోడవరం మండల పరిషత్ కార్యాలయంలో యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించనునట్టు ఎండిఓ బివిఎస్ రాజు తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి లతోపాటు మండలంలో గల ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు విధిగా హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆడపిల్లల భవిష్యత్తుకు 'సుకన్య సమృద్ధి' భరోసా




గాజువాక,జూన్ 19,ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి యోజన పథకం ఆడపిల్లల భవిష్యత్తుకు ఎంతగానో దోహదపడుతుందని బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు. ప్రధాని మోదీ 12 ఏళ్ల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా.. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ సూచనల మేరకు విమాననగర్‌లో జిల్లా ఓబీసీ, మహిళా మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం 'జన్ కళ్యాణ్' శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన నరసింగరావు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రధాని మోదీ నేతృత్వంలో దేశం సంక్షేమం, అభివృద్ధిలో దూసుకుపోతోందన్నారు. విమాన నగర్ పోస్టాఫీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సుకన్య సమృద్ధి, సురక్ష బీమా పథకాలపై అవగాహన కల్పించారు. పలువురు మహిళలు తమ కుమార్తెల పేరున పొదుపు ఖాతాలు తెరిచారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కంటుబుక్త శ్రీనివాసు, పల్లి శ్రీనివాస్ నాయుడు, రోణంకి విజయ చంద్రుడు, నాదెండ్ల జ్యోతి, కిలపర్తి సత్యనారాయణ, పోస్ట్‌మాస్టర్ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి పథంలో ఆంధ్రప్రదేశ్

గాజువాక,జూన్ 19, ప్రభాతవార్త




కూటమి ప్రభుత్వం రెండేళ్ల సుపరి పాలనలో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిం చిందని బీజేపీ గాజువాక ఇంచార్జ్, రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు. బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన 'ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి – ప్రజల ఆశీర్వాదం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ సంస్థలు, శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను కూటమి నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. ప్రభుత్వం సాధించిన ప్రగతి విశేషాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నరసింగరావు మాట్లాడుతూ.. ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. లీగల్ సెల్ ఇంచార్జ్ విజయ్ కృష్ణ, కూటమి నాయకులు కృష్ణా రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా యాప్‌పై బూత్ ఏజెంట్లకు అవగాహన



గాజువాక,జూన్ 19,ప్రభాతవార్త

క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాల ను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేం దుకు ప్రతి ఒక్కరూ సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని వైకాపా కేంద్ర కార్యాలయ ప్రతినిధులు వెంకటేష్, ప్రసాద్ పిలుపు నిచ్చారు. పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన 'ఎస్ఐఆర్' ఆన్‌లైన్ యాప్‌పై 68వ వార్డు బూత్ ఏజెంట్ల అవగాహన సమావేశం మిందిలోని రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్ నివాసంలో నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ప్రతినిధులు యాప్‌లోని ముఖ్య ఫీచర్లు, క్షేత్రస్థాయిలో దానిని ఉపయోగించే విధానంపై ఏజెంట్లకు సవివరంగా అవగాహన కల్పించారు. ఇంటింటి సర్వే చేపట్టే సమయంలో ఓటర్ల వివరాల నమోదు, యాప్ వినియోగంలో పాటించాల్సిన మెళకువలను వివరించారు. రానున్న రోజుల్లో ఈ యాప్ ద్వారా పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి కృషి చేస్తామని ఏజెంట్లు తెలిపారు. సమావేశంలో 68వ వార్డు పరిధిలోని వైకాపా బూత్ ఏజెంట్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత విద్యా మిత్రా కిట్లు పంపిణీ

ఆరిలోవ, జూన్ 18, ప్రభాతవార్త



శ్రీసర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర పథకం ద్వారా విద్యార్థులకు ఉచిత విద్యా కిట్లును పెదగదిలి ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కలిపిస్తూ కూటమి ప్రభుత్వం అందిస్తున్న విద్యా సామాగ్రిని 9 వార్డ్ ఇంచార్జ్ బుదుమూరు గోవింద్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాఠశాలల పునః ప్రారంభిన సందర్భంగా 1 నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బుక్స్, యూనిఫార్మ్స్, బెల్ట్, షూస్, బాగ్స్ అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నంత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్య అందరికి అందాలని సదుద్దేశంతో ఈ మహత్తర కార్యక్రమం నకు శ్రీకారం చుట్టారని తెలిపారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను ప్రతిరోజూ స్కూల్ కి బాధ్యతగా పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తూర్పు ఐటీడీపి అధ్యక్షులు బాదరు బాలరాజు, స్కూల్ సిబ్బంది సాయి కృష్ణ టీచర్, సింహాచలం మాస్టర్, అంగనవాడి టీచర్స్ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఖాన్ శాస్త్రీయ పరిశోధన కథనాలకు అరుదైన గౌరవం



ఆరిలోవ జూన్ 18 ప్రభాతవార్త

ఈ ఏడాది సెప్టెంబర్లో జపాన్ లోని క్యోటో లో జరగనున్న ప్రతిష్టాత్మక ఎస్ ఐ సి ఓ టి ( ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ ఆర్థోపెడిక్ సర్జరీ అండ్ ట్రమా టాలజీ ) ఆర్థోపెటిక్ వరల్డ్ కాంగ్రెస్ లో ప్రొఫెసర్ ఒ హెచ్ ఓ డి డాక్టర్ అబ్దుల్ డి ఖాన్ సమర్పించిన ఐదు శాస్త్రీయ పరిశోధన కథనాలు ఆమోదించి ఎస్ ఐ సి ఓ టి ఆర్థోపెడిక్ వరల్డ్ కాంగ్రెస్ లేఖలు పంపినట్లు డాక్టర్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శాస్త్రీయ వ్యాసాలలో డాక్టర్ అబ్దుల్ డి ఖాన్ నిర్వహించిన కొన్ని అరుదైన వినూత్నమైన శాస్త్ర చికిత్సల యొక్క క్రియాత్మిక ఫలితాలు ఉన్నాయి. వీటిలో మెనిస్కల్ టియర్స్ కోసం ఫాస్ట్ ఫిక్స్ పరికరాన్ని, ఏసీఎల్ పునర్నిర్మాణం కోసం అల్ట్రా బట్టన్ అండ్ బయోస్క్రూ ఇంప్లాంట్లను అమర్చుకున్న రోగులు ఉన్నారు. రోగులందరూ మంచి క్రియాత్మిక పునర్దరణ సాధించారు. అపోలో హాస్పిటల్ యాజమానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉన్నత శిఖరాలకు చేర్చే ఆయుధం విద్య: గంటా

విశాఖపట్నం, జూన్ 18 ప్రభాతవార్త




ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి చదువు ఒక్కటే బలమైన ఆయుధమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం భీమిలి కేజీబీవీ సందర్శించిన ఆయన ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులను అభినందిస్తూ భవిష్యత్ లక్ష్యాన్ని హైస్కూల్ దశలోనే నిర్దేశించుకుని దానికి తగ్గట్టుగా శ్రమించాలన్నారు. వర్షపు చినుకుల్లాంటి విద్యార్థులు అల్చిప్ప లాంటి ఉత్తమ విద్యాసంస్థలు, టీచర్ల చెంతన చేరితే ముత్యాలుగా మారతారని చెప్పారు. కొత్త తరగతి గదులను త్వరలో ప్రారంభిస్తామని, ప్రహరీగోడ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మంచి ఫలితాలు సాధించిన కేజీబీవీ టీచర్లకు, విద్యార్థినులకు గంటా అభినందనలు తెలియజేశారు. ఇంటర్ లో ఎక్కువ మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థినులు మాట్లాడుతూ భవిష్యత్ లో తాము జిల్లా కలెక్టర్, డాక్టర్ అవుతామన్నారు. విద్యార్థినులకు గంటా స్కూల్ యూనిఫారాల సహా బ్యాగులు, పుస్తకాలు, బెల్టులు అందజేశారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపీడీ చంద్రశేఖర్, జోనల్ కమిషనర్ వి.అయ్యప్ప నాయుడు, ఎమ్మార్వో పి.రామారావు, ప్రిన్సిపాల్ గంగా భవాని, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గాడు వెంకటప్పడు, గంటా నూకరాజు, గాడు చిన్ని కుమారి లక్ష్మి, గొలగాని నరేంద్ర, కనకల అప్పలనాయుడు, చురకల రమణ, కె.రామానాయుడు, గరే గుర్నాథ్, గరికిన ఎల్లాజీ, సీహెచ్. కుమార్ పాల్గొన్నారు.

### 90 మంది దివ్యాంగులకు పరికరాల అందజేత

భీమిలి భవిత కేంద్రంలో వివిధ రకాల వైకల్యాలతో బాధపడుతున్న 90 మంది దివ్యాంగులకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, వాకర్స్, బ్రెయిలీ కిట్లు, వినికిడి యంత్రాల వంటి పరికరాలు అందజేశారు. దివ్యాంగులను చూసి మనసు కలచివేసిందని గంటా పేర్కొంటూ.. టీచర్లు, తల్లిదండ్రులు వారికి విద్యా బుద్ధులు చెప్పే విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. వారిని ప్రేమతో సాకాలని చెప్పారు.

### షాదీఖానా ప్రారంభించిన గంటా

తగరపువలసలో రూ. 56 లక్షల జీవీఎంసీ నిధులతో నిర్మించిన షాదీఖానాను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం మైనారిటీలకు అండగా ఉంటుందని ఈ సందర్భంగా మాట్లాడుతూ చెప్పారు. ముస్లిం స్మశాన వాటిక సమస్యను స్థానిక ముస్లిం నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు.

## సీమన్ సురేష్ కుటుంబానికి రూ.10 కోట్ల పరిహారం ఇవ్వాలి



గాజువాక,జూన్ 19,ప్రభాతవార్త

అమెరికా సైనిక దాడిలో మృతి చెందిన విశాఖకు చెందిన సీమన్ పట్నాల సురేష్ కుటుంబాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఆదుకోవాలని ఫార్వర్డ్ సీమన్ యూనియన్ ఆఫ్ ఇండియా (సిఐటియు) డిమాండ్ చేసింది. అంతర్జాతీయ జలాల్లో జరిగిన దాడిలో ప్రాణాలు కోల్పోయిన సురేష్ భౌతికకాయం శుక్రవారం శ్రీహరిపురం శ్రీనివాసనగర్ లోని ఆయన నివాసానికి చేరుకుంది. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు ఆయన పార్థివదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. యుద్ధంతో ఏమాత్రం సంబంధం లేని అమాయక భారతీయ సీమన్ ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమన్నారు. ఈ ఘటనపై ఐక్యరాజ్యసమితి ద్వారా సమగ్ర విచారణ జరిపించి, అమెరికాపై ఒత్తిడి తెచ్చి బాధితులకు న్యాయం చేయాలన్నారు. మృతుడి కుటుంబానికి రూ.10 కోట్ల నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం ఇవ్వడంతో పాటు పిల్లల చదువుల బాధ్యతను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో యూనియన్ నాయకులు వి.ఎస్. పద్మరాజు, బి. జగన్, లక్ష్మణమూర్తి, పైడ్రాజు తదితరులు పాల్గొన్నారు.

## సుకన్య సమృద్ధి, బీమా పథకాలపై ప్రత్యేక అవగాహన

మాధవధార, జూన్ 19, ప్రభాతవార్త



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 సంవత్సరాల సుపరి పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్ ఆదేశాల మేరకు, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్, ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లి శ్రీనివాస్ నాయుడు నాయకత్వంలో, ఓబీసీ జిల్లా అధ్యక్షులు రోణంకి విజయ చంద్రుడు సూచనలతో విశాఖ జిల్లా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో సుకన్య సమృద్ధి,బీమా పథకాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు.ఇందులో భాగంగా జూన్ 18వ తేదీ నుంచి ఎంవిపి కాలనీ, మధురవాడ,మద్రిపాలెం,విమాన్ నగర్ పోస్టాఫీస్‌లో సుకన్య సమృద్ధి యోజన మరియు వివిధ బీమా పథకాలపై అవగాహన కల్పిస్తూ,నమోదు సేవలు అందించేందుకు ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేయనున్నట్టు జిల్లా నాయకులు పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయన్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొవాలన్నారు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఉద్దేమన్నారు.ఈ సందర్భంగా హెడ్ పోస్టాఫీసు సూపరిడెంట్ ఎన్ వి ఎస్ ఎన్ రాజును కలిసి వినతి అందించారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి అడారి సతీష్ ఉన్నారు.

## సకాలంలో పూర్తయిన పొట్నూరు గ్రామ కల్వర్టు నిర్మాణం



పద్మనాభం, జూన్ 19, ప్రభాతవార్త

మండలంలో పొట్నూరు గ్రామ ప్రారంభంలో లక్షల రూపాయలతో నిర్మాణం తలపెట్టిన కల్వర్టును అధికారులు, కాంట్రాక్టర్ సకాలంలోనే వేగవంతంగా పూర్తి చేసారు. వర్షాకాలంలో గ్రామం ముందున్న ఊరగెడ్డపై నీరు ప్రవహించడంతో రెండు మూడు రోజులు పాటు రాకపోకలు నిలిచిపోయేవి.ఈ విషయం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దృష్టికి స్థానిక టీడీపీ నాయకులు తీసుకెళ్లడంతో ఆయన స్పందించి సుమారు ఏభై లక్షల రూపాయలను విడుదల చేసి నెల కిందట దీనిని నిర్మాణానికి శంఖుస్థాపన చేసారు.వర్షా కాలం ముంచుకు రావడంతో అధికారులు, కాంట్రాక్టర్ ప్రజలకు ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ఈ కల్వర్టును పూర్తి చేశారు. దీంతో గ్రామ ప్రజల చిరకాల కళ నెరవేరింది.

## బిల్వోలు,బి ఎల్ ఎలు సమన్వయంతో ఎస్ఐఆర్‌ను విజయవంత చేయాలి

పద్మనాభం, జూన్19, ప్రభాతవార్త




మండలంలో పలు గ్రామాలలో జరుగుతున్న ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను బిల్వోలు, బి ఎల్ ఎ లు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని తహాశీల్దారు డి శైలిజ కోరారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్ పై బిల్వోలకు, బి ఎల్ఎ ల సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు.పెండింగలో ఉన్న ఎన్యుమరేషన్ ఫారాలను తక్షణమే పంపిణీ చేయాలని అన్నారు. ఈ సర్ కార్యక్రమంను వేగవంతం చేయాలని, రేవిడి, పొట్నూరు, రెడ్డిపల్లి, కోరాడ, గెద్దపేట గ్రామాలలో సర్ ప్రక్రియ వెనుకబడిందని ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ఎలాంటి తప్పులు జరిగినా జిల్లా ఉన్నత అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండిఒ బండారు చిన్నారావు, ఉప తహాశీల్దారు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## యుఎఫ్ఎస్ గ్రామ సభలపై విస్తృతంగా పర్యటించిన ఎండిఒ చిన్నారావు



పద్మనాభం, జూన్ 19, ప్రభాతవార్త

మండలంలో ఉన్న ఇరవై రెండు గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం జరిగిన యు ఎఫ్ ఎస్ డేటా సామాజిక గ్రామ సభలపై ఎంపిడిఒ బి.చిన్నారావుతో పాటు గ్రామాల ప్రత్యేక అధికారులు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సభలు, డేటా జాబితా ప్రత్యేకతను వివరించారు.ఈ డేటా జాబితాను ప్రతి ఒక్కరు పరిశీలించి ఏమైనా తప్పులుంటే గ్రామ సభలలో ఫిర్యాదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎండిఒలు బివి రమణ, రామకృష్ణనాయుడు పాల్గొన్నారు.

## సురేశ్ కుటుంబసభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే గణబాబు



గాజువాక,జూన్ 19,ప్రభాతవార్త

మెరైన్ చీఫ్ ఇంజినీర్ పట్నాల సురేశ్ పార్థివ దేహం శ్రీహరిపురంలోని ఆయన నివాసానికి చేరుకుంది. ఈ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా గణబాబు (గణవెంకట రెడ్డి నాయుడు) సురేశ్ కుటుంబసభ్యులను కలిసి పరామర్శించారు. వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ దురదృష్టకర ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ప్రత్యేకంగా మాట్లాడారని తెలిపారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం తరఫున అన్ని విధాలా ఆదుకుంటామని, అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేతో పాటు ఎమ్మార్వో రమేశ్, మల్కాపురం పోలీసులు బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఉన్నారు.

## కూర్మన్నపాలెం గ్రామసభ డేటా పరిశీలన

గాజువాక,జూన్ 19,ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం ఏర్పాటైన రెండేళ్లవుతున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు మిన్నంటాయి. ఇందులో భాగంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కూర్మన్నపాలెం సచివాలయంలో నిర్వహించిన గ్రామసభలో తెదేపా నాయకుడు చదరం తులసీరామ్ పాల్గొన్నారు. సచివాలయ సిబ్బంది సేకరించిన గ్రామసభ డేటాను, ప్రజల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తులసీరామ్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం 'సూపర్ సిక్స్' వంటి సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తూ, మరిన్ని కొత్త పథకాలతో ప్రజల్లోకి దూసుకెళ్తోందని కొనియాడారు. సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల సమస్యలను సేకరిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజలంతా సంతోషంగా ఉన్నారని.. కొత్త రేషన్‌కార్డులు, పింఛన్ల కోసం కొంతమంది ఎదురుచూస్తున్నారని, ఆ సమస్యలను కూడా ప్రభుత్వం త్వరలోనే పరిష్కరిస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

## ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు కల్పించాలి



### -జిల్లా కలెక్టర్‌కు ఏపీయూఎస్ వినతి

పిఎం పాలెం, జూన్ 19, ప్రభాతవార్త

ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు కల్పించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఏపీయూఎస్) ప్రతినిధుల బృందం జిల్లా అధ్యక్షుడు అవనాపు అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్‌ను కలిసి వినతిపత్రం అందజేసింది. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లో జరిగిన ఈ సమావేశంలో విద్యా హక్కు చట్టాన్ని సవరించి 2010కు ముందు ఉద్యోగంలో చేరిన ఉపాధ్యాయులకు తప్పనిసరి టెట్ అర్హత నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. టెట్ అర్హత నిబంధనల కారణంగా ఉపాధ్యాయుల ఉద్యోగ భద్రత, పదోన్నతులపై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వినతిపత్రం ప్రతులను ప్రధానమంత్రి, కేంద్ర విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు జిల్లా కలెక్టర్ ద్వారా పంపించాలని సంఘం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మారకొండపట్నాయకుని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జి.టి.వి. సుదర్శన్ పట్నాయక్, కోశాధికారి కనకల సన్యాసినాయుడు, మీడియా కన్వీనర్ విన్నకోట ఫణికుమార్, జీవీఎంసీ నగర శాఖ అధ్యక్షుడు ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షులు తాలాడ అప్పలనాయుడు, లగుడు అప్పారావు, తనుకు బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణాపై పెందుర్తి పోలీసుల ఉక్కుపాదం

### యువత భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి - పెందుర్తి పోలీసుల విజ్ఞప్తి

విశాఖపట్నం, జూన్ 19 ప్రభాతవార్త



విశాఖపట్నం నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో మాదకద్రవ్యాల నిర్మూలనకు చేపడు తున్న ప్రత్యేక చర్యలలో భాగంగా, పెందుర్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది మరో విజయవం తమైన ఆపరేషన్ నిర్వహించారు. పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ సూచనల మేరకు, ఎస్.ఐ. ఎన్.వి. భాస్కర రావుకి అందిన విశ్వసనీయ సమాచా రం ఆధారంగా, పెందుర్తి రైల్వే స్టేషన్ సమీపంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఒడిశా రాష్ట్రానికి చెందిన ముదులి రామా (26 సంవత్సరాలు) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా, అతని వద్ద ఉన్న బ్యాగులో సుమారు 8.406 కిలోల గంజాయి గుర్తించారు. మధ్యవర్తుల సమక్షంలో నిర్వహించిన తనిఖీ సందర్భంగా గంజాయిని స్వాధీనం చేసుకొని, చట్టపరమైన విధివిధానాలు పాటిస్తూ నమూనాలు సేకరించబడి నవి. నిందితుడి వద్ద ఉన్న మొబైల్ ఫోన్‌ను కూడా దర్యాప్తు నిమిత్తం స్వాధీనం చేసు కున్నారు. అనంతరం నిందితుడిని అదుపులోకి తీసుకొని సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా పెందుర్తి పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, గంజాయి ఇతర మాదకద్రవ్యాల వినియోగం, రవాణా, విక్రయం వంటి కార్యకలాపాలు యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా సమాజ శాంతి భద్రతలకు కూడా ముప్పుగా మారుతున్నాయని తెలిపారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-112కు సమాచారం అందించాలని కోరారు.

## ఇన్‌సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు కల్పించాలి

### కలెక్టర్‌కు ఆపస్ ప్రతినిధుల వినతి

ఆనందపురం, జూన్ 19, ప్రభాతవార్త:



ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు కల్పించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) ప్రతినిధుల బృందం జిల్లా అధ్యక్షుడు అవనాపు అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించింది. కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో, విద్యా హక్కు చట్టం లో సవరణలు చేపట్టి 2010 సంవత్సరానికి ముందు ఉపాధ్యాయ ఉద్యోగాల్లో చేరిన వారికి టెట్ పరీక్ష తప్పనిసరి నిబంధన నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. అలాగే వారి ఉద్యోగ భద్రత, పదోన్నతులపై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడకుండా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఏబీఆర్ఎస్ఎం జాతీయ సంస్థ పిలుపు మేరకు ఈ విజ్ఞప్తిని చేపట్టినట్లు నాయకులు తెలిపారు. జిల్లా కలెక్టర్ ద్వారా ఈ వినతిపత్రం ప్రతులను ప్రధానమంత్రి, కేంద్ర విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని జిల్లా అధ్యక్షుడు అవనాపు అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి జి.టి.వి. సుదర్శన్ పట్నాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మారకొండపట్నాయుని శ్రీనివాస్, కోశాధికారి కనకల సన్యాసినాయుడు, మీడియా కన్వీనర్ విన్నకోట ఫణికుమార్, జీవీఎంసీ నగర శాఖ అధ్యక్షుడు ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షులు తాలాడ అప్పలనాయుడు, లగుడు అప్పారావు, తనుకు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్‌లో అభివృద్ధి పనులను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్

విశాఖపట్నం, జూన్ 19, ప్రభాతవార్త



మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ సౌత్ జోన్ లో పలు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులకు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. శుక్రవారం ఆయన సౌత్ జోన్‌లో 27,39 వార్డులలో అభివృద్ధి పనుల ప్రతిపాదనలను, నిర్మాణాలను సౌత్ జోన్ జోనల్ కమిషనర్ ఎం. మల్లయ్య నాయుడు, కార్యనిర్వాహక ఇంజనీర్ వెంకటేశ్వరరావు తో కలిసి పరిశీలించారు. కమిషనర్ ముందుగా సౌత్ జోన్, వార్డు 27, దొండపర్తి ప్రాంతంలో కళ్యాణ మండపం నిర్మాణ ప్రతిపాదనలకు సంబంధించిన ప్రస్తుతం ఉన్న పాత భవనాన్ని పరిశీలించారు. ఆ భవనం స్థానంలో కొత్తగా కళ్యాణ మండపం నిర్మించేందుకు చేపట్టిన ప్రతిపాదనలను మంజూరు చేసి త్వరితగతిన కళ్యాణమండపం నిర్మాణం పనులను పూర్తి చేయాలని కార్య నిర్వాహక ఇంజనీర్ వెంకటేశ్వరరావుకు ఆదేశించారు. అనంతరం 39 వ వార్డులో నిర్మాణం పూర్తయిన బాబూలాల్ జిమ్ బిల్డింగ్ ను పరిశీలించారు. వ్యాయామశాలను ఉపయోగించుకోవడానికి ఎంతమంది ప్రజలు వస్తున్నారని ఆరా తీస్తూ అక్కడున్న వ్యాయామ పరికరాలను పరిశీలించారు. వ్యాయామ శాలకు సంబంధించి రెవెన్యూ జనరేషన్ కు కార్యచరణ చేపట్టాలని, అలాగే వ్యాయామశాలపై మొదటి అంతస్తు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడును, కార్యనిర్వాహక ఇంజనీర్ వెంకటేశ్వరరావును కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప కార్యనిర్వాహక ఇంజనీరు విజయకుమార్ ,సహాయక ఇంజనీర్ సమీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి. నెం.9-29-15/7, పద్మావతి టవర్స్,
బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
ఋణగ్రహీత: శ్రీ చెన్న గురుమూర్తి, తండ్రి: సిహెచ్. కృష్ణారావు, డి.నెం. 20 47 1, డౌన్ రెల్లి వీధి, శబరినగర్, AVN కాలేజ్ రోడ్డు, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్.
డియర్ సర్ / మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, విశాఖపట్నం మహారాణిపేట బ్రాంచ్ నుండి శ్రీ చెన్న గురుమూర్తి గారు పొందిన లోన్స్ / ఋణ సౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేదీ | వడ్డీతో కలిపి ఈ తేదీ నాటికి బకాయి మొత్తం | వడ్డీ రేటు |
|---|---|---|---|
| హౌసింగ్ ఫైనాన్స్ అకౌంట్ నెం. 6209619000006 | రూ. 12,00,000/- తేది: 26-07-2016 | రూ. 9,44,476.35/- | 8.95% |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది. 09-06-2026న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.9,44,476.35 (అక్షరాల తొమ్మిది లక్షల నలభై నాలుగు వేల నాలుగు వందల డెబ్బై ఆరు రూపాయలు మరియు ముప్పై ఐదు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది. SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

**తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి**

సెర్సాయ్ ఐడి: 200014116577: గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, చెంగలరావు పేట వార్డు, డౌన్ రెల్లి వీధి, టి.ఎస్.నెం.895 లో మొత్తం విస్తీర్ణం 340 చ॥గ॥లు లేదా 284.28 చ॥మీ॥లోని 290 చ॥గ॥లో అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని 25 చ॥గ॥లు లేదా 20.90 చ॥మీ॥లు విస్తీర్ణం వాటాతో "ఆది శ్రీ రెసిడెన్సీ" నందు మొదటి అంతస్తులోని విస్తీర్ణం 600 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలు కలిపి), డోర్ నెం.20-47-1, మున్సిపల్ అసెస్‌మెంట్ నెం. 10692, వాటర్ ట్యాక్స్ అసెస్‌మెంట్ నెం. 8017, ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం. 112101A300315303 కలిగిన ఫ్లాట్ నెం. 201. మొత్తం ఆస్తి హద్దులు: తూర్పు: 5 అ॥ల లేన్, దక్షిణం: పి. అప్పారావు, సిహెచ్. అమర్ ప్రసాద్ తదితరులుకు చెందిన ఆస్తి, పడమర: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, ఉత్తరం: ఎస్.నాగేశ్వరరావు, చెన్న చిన్నతల్లి, వద్దాది కళ్యాణరావుకు చెందిన ఆస్తి. కొలతలు: తూర్పు: 42.50 లేదా 12.95 మీ॥, దక్షిణం: 72.00 లేదా 21.94 మీ॥, పడమర: 43.00 లేదా 13.10 మీ॥, ఉత్తరం: 73.50 లేదా 22.40 మీ॥. మొదటి అంతస్తులో ఫ్లాట్ నెం. 201 హద్దులు: తూర్పు: బహిరంగ ప్రదేశం, దక్షిణం: ఫ్లాట్ నెం. 202, పడమర: ఉమ్మడి వరండా, ఉత్తరం: బహిరంగ ప్రదేశం. టైటిల్ హోల్డర్ పేరు : శ్రీ చెన్న గురుమూర్తి.

తేది: 12.06.2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

20skl13:20skl13.qxd 19-06-2026 22:27 Page 1



# ప్రభుత్వ పాఠశాలలలో ఉద్యోగస్తుల పిల్లలు చేరిక



**ఇచ్ఛాపురం, జూన్ 19, ప్రభాతవార్త :**

మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్, పంజా స్ట్రీట్ పాఠశాలలో 2026–27 విద్యా సంవత్సరానికి గాను 1వ తరగతిలో నూతనంగా ఇచ్చా పురం టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఈ కాప్స్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కో అనిల్ కుమార్ తన కుమారుడును, అలాగే రాజపురం హైస్కూల్‌లో లెక్కల ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న కంచరాపు నాగరాజు తన కుమార్తెను 1వ తరగతిలో పంజా స్ట్రీట్ పాఠశాలలో జాయిన్ చేశారు. అలాగే ధర్మపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న తేజేశ్వరరావు తన కుమారుడుని అదే పాఠశాలలో ప్రైవేటు కాన్వెంట్ నుండి ప్రభుత్వ పాఠశాలకు బదిలీ చేశారు. వీరిని ఎంఈవో, హెచఎం ఎస్.విశ్వనాధం అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజన పథకం, విద్యా మిత్ర కిట్లు మరియు ఇతర సౌకర్యాల పట్ల తల్లిదండ్రుల్లో విశ్వాసం పెరుగుతున్నందున ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలు అధికమవుతున్నాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కరరావు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులను అభినందించి, విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.

# సస్పెన్షన్ ఎత్తివేయాలని గ్రీవెన్స్‌లో వినతి



**సీతంపేట, జూన్ 19 ప్రభాతవార్త :**

పూతకవలస గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో పని చేస్తూ ఇటీవల సస్పెన్స్‌కు గురైన పిఈటి ఎస్.లక్ష్మి తన సస్పెన్షన్ ఎత్తి వేయాలని ఐటీడీఏ ప్రజా గ్రీవెన్స్‌లో వినతి పత్రం అందజేశారు. శుక్రవారం ఐ టి డి ఏ ఎస్ ఆర్ శంకరన్ సమావేశం మందిరంలో పిఓ పవర్ స్వప్నిల్ జగన్నాథ్ ఆధ్వర్యంలో ప్రజా గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ గ్రీవెంట్స్‌కు 9 వినతులు వచ్చినట్లు పీవో తెలిపారు. కార్యక్రమంలో ఈ.రమాదేవి, డిడి అన్నదొర, పీహెచఓ వెంకట గణేష్, డిప్యూటీ డిఇఓ పాలక నారాయడు, డిప్యూటీ డీఎంహెచఓ డాక్టర్ విజయపార్వతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా ఉమాపాలేశ్వర స్వామి కల్యాణం



**సంతబొమ్మాళి, జూన్ 19, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో సంతబొమ్మాళిలో వెలసిన శ్రీఉమా పాలేశ్వర స్వామి కళ్యాణం శుక్రవారం కన్నుల పండుగగా జరిగింది. గ్రామ పురోహితులు ఆధ్వర్యంలో ప్రతి ఏటా అత్యంత వైవభంగా నిర్వహిస్తారు. ఆలయ కమిటీ సభ్యులు ముందు రోజు పాలేశ్వర స్వామి ఉత్సవమూర్తులను సంతబొమ్మాళి గ్రామంలో తిరువీధి నిర్వహించారు. శనివారం ఉదయం గణపతి పూజతో ప్రారంభమై, స్వామి వారికి మహా రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వేద పండితులు విశ్వనాధశర్మ ఆధ్వర్యంలో వారి శిష్య బృందం నాగరాజు శర్మ ఉమా పాలేశ్వరుని కళ్యాణంను భక్తి శ్రద్దలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ స్వామి వారి కళ్యాణంలో సంతబొమ్మాళి, కోటబొమ్మాళి, నగిరి పెంట, తెనిగిపెంట, అంట్లవరం, తాళ్లవలస గ్రామాల నుంచి భక్తులు ఎక్కువగా పాల్గొని తరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వందలాది మంది భక్తులు కోసం ప్రసాదం ఏర్పాటు చేశారు.

# సొంత స్థలంలో ఇల్లు నిర్మాణం చేయకుండా అడ్డుకుంటున్నారు



**సంతబొమ్మాళి, జూన్ 19 ప్రభాతవార్త :**

ఇల్లు నిర్మాణం చేయకుండా అడ్డుకుంటున్నారని మా స్థలంలో చెట్లును జెసిబితో తొలగించి అడిగితే దౌర్జన్యం చేస్తున్నారంటూ ఉమిలాడ గ్రామానికి చెందిన బాధితులు మైలపిల్లి ఓంకార్ అతని తల్లి లావణ్య ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మండలం ఉమిలాడ గ్రామ పెద్దలను కలిసి తమ గోడును వినిపించి అనంతరం విలేకరులతో తమ ఆవేదనను వెల్లబుచ్చారు. మా గ్రామం పక్కన ఉన్న పోలాకి మండలం గుప్పెడుపేట పంచాయితీ చిన్నకొరివిపేట గ్రామంలో పూర్వం నుంచి మాకు పూరిల్లు, సొంత ఆస్తులు ఉన్నాయి. మా తాతలు, తండ్రి అక్కడే నివాసముండగా కొన్నేళ్ల క్రితం పక్క గ్రామం ఉమిలాడ వచ్చి నివసిస్తున్నాము. చిన్నకొరివిపేటలో ఉన్న పురిల్లు కూలి పోవడంతో దాని స్థానంలో కొత్త ఇల్లు నిర్మాణం చేయడానికి ప్రయత్నించగా అధికార పార్టీ కార్యకర్తలు సురపతి నీలయ్య ,మెరుగు చిరంజీవి, పొన్నాడ లక్ష్మణరావు, సురపతి లక్ష్మణరావు, పొన్నాడ తాతారావు, కొమర జంగమయ్య, గుంటూ పోలరావు, చోడుపిల్లి దుర్గారావు లు అడ్డుకున్నారన్నారు. అంతటితో ఆగకుండా మాపైన దాడులు చేసి మా ఆస్తిలో ఉన్న చెట్లను జెసిపి సహాయంతో తొలగించి ట్రాక్టర్ సాయంతో ఇసుకను తరలించిపోయారన్నారు. ఇల్లు నిర్మాణం చేయడానికి వెళుతున్న ప్రతిసారి దౌర్జన్యం, దాడులు చేస్తున్నారని అన్నారు. అంతటితో ఆగకుండా టిడిపి కార్యకర్త సురపతి నీలయ్య ఫోన్‌లో అసభ్యకరంగా మాట్లాడి చంపుతానని బెదిరించాలని తెలియజేశారు. దీంతో పోలాకి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి రోజులు గడిచిన కేసు నమోదు చేయలేదని చివరికి నా మీద బైండోవర్ నమోదు చేస్తామని అన్నారని వాపోయారు. దీంతో జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశామని బాధితులు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు.

# సబ్సిడీ వరి విత్తనాల పంపిణీ ప్రారంభం



**ఇచ్ఛాపురం, జూన్ 19 ప్రభాతవార్త:**

మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో ఖరీఫ్–2026 సీజన్‌కు అవసరమైన సబ్సిడీ వరి విత్తనాల పంపిణీకి చర్యలు చేపట్టడం జరిగింది. మండలానికి ఎంటియు–1061 –449 క్వింటాళ్లు, ఎంటియు–1064 – 99 క్వింటాళ్లు, ఎంటియు–7029 – 23 క్వింటాళ్లు, ఎంటియు–1181 – 61 క్వింటాళ్లు, బిపిటి–5204 – 38 క్వింటాళ్లు మరియు ఎంటియు–1224 – 37 క్వింటాళ్లు ఉన్నాయి. ప్రస్తుతం బెల్లుపడ, బీర్లంగి, బుర్జపాడు, ఈదుపురం, కేదారిపురం, కీర్తిపురం, కొఠారి, మండపల్లి, రత్తకన్న, తేలుకుంచి మరియు తులసిగాం, 11 రైతు సేవా క్లస్టర్ల కేంద్రాలో విత్తనాల పంపిణీ కొనసాగుతోంది. ఇప్పటివరకు మండలంలో 537 క్వింటాళ్ల విత్తనాలు రైతులకు పంపిణీ చేయబడగా, మిగిలిన విత్తనాలు రైతుల అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉంచబడ్డాయి. అర్హులైన రైతులు తమ ఆధార్ సంఖ్య, నమోదు చేసిన మొబైల్ నంబర్ వివరాలతో సంబంధిత రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి సబ్సిడీ విత్తనాలను పొందవచ్చు. పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ, ప్రతి రైతుకు ప్రభుత్వ నిబంధనల మేరకు విత్తనాలు అందజేయబడుతున్నాయి. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రైతు సేవా కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయబడ్డాయని, విత్తనాల పంపిణీ ప్రక్రియను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

# ఖరీఫ్ వరి విత్తనాలు పంపిణీ



**సంతకవిటి, జూన్ 19, ప్రభాతవార్త:**

సంతకవిటి మండలం బొద్దూరులో ఖరీఫ్ సీజన్ సంబంధించి రైతులకు వరి విత్తనాలను రైతు సేవ కేంద్రం వద్ద శుక్రవారం రాజాం నియోజకవర్గం వాణిజ్య విభాగాల అధ్యక్షులు వొల్లూరు గణేష్ వ్యవసాయ సహాయకలు పంపిణీ చేశారు. ఖరీఫ్ సాగుకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మవారి కాలనీలో చేతి పంపు బోర్లు చుట్టూ నిర్మాణం



**రాజాం, జూన్ 19, ప్రభాతవార్త:**

రాజా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అమ్మవారి కాలనీ దగ్గరలో తోటపల్లి నిర్వహిత కాలనీ సమీపంలో ఉన్న చేతి పంపు బోరు, చుట్టూ ప్లాట్‌ఫారం లేని విషయాన్ని గుర్తించి ఈ చేతి పంపు బోరు చుట్టు ప్లాట్ ఫారం నిర్మాణం చేపట్టండి మహా ప్రభు అనే శీర్షికన వార్త దినపత్రికలో ప్రచురించగా స్థానిక మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు వెంటనే స్పందించి హుటాహుటిన ప్లాట్‌ఫారం నిర్మాణ పనులు చేపట్టారు. అలాగే కాలనీలో ఉన్న మిగతా చేతి పంపు బోర్లు విషయంలో కూడా స్పందించి నిర్మాణ పనులు చేపట్టారు. ఈ విధంగా చేతి పంపు బోర్లు చుట్టూ నిర్మాణాలు చేపట్టినందుకు గాను మున్సిపల్ కమిషనర్ తీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# జిల్లా స్థాయి సభలో పాల్గొన్న తెలుగుదేశం నాయకులు



**కోటబొమ్మాళి, జూన్ 19, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రం శ్రీకాకుళంలో శుక్రవారం జరిగిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ళ కాలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ జిల్లా సభలో మండలానికి చెందిన పలువురు దేశం నాయకులు పాల్గొన్నారు. ఈ మేరకు కరుదు పంచాయతీ చౌదరికొత్తూరుకు చెందిన తెలుగు దేశం పార్టీ మండల కార్యనిర్వహక కార్యదర్శి నాళ్ళ ఆదినారాయణ (చిన్ని) టెక్కలి నియోజకవర్గం టి ఎన్ టి యు సి అధ్యక్షుడు జి.నర్సింగరావులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# పీకే పాలెం సముద్రతీరంలో ఘోర అగ్ని ప్రమాదం

## -56 వలలు, ఒక మర బోటు దగ్ధం



**కవిటి, జూన్ 19 ప్రభాతవార్త**

బెజ్జిపుట్టుగ పంచాయతీ పెద్దకర్రివానిపాలెం గ్రామంలో గురువారం అర్ధరాత్రి సముద్ర తీరంలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో 8 మంది మత్యకారులకు చెందిన 56 వలలు అలానే ఒక మర బోటు అగ్ని ప్రమాదంలో దగ్ధమయ్యాయి. దీని విలువ సుమారు ఒక కోటి 50 లక్షల వరకు ఉంటుందని అంచనా. స్థానికుల కథనం మేరకు పెద్ద కర్రివానిపాలెం గ్రామానికి చెందిన సాగూరు వెంకటేశు, కర్రీ కృష్ణారావు, కర్రీ వేమన, కర్రీ గోపాలరావు, కర్రీ గణపతి, గండుపల్లి తిరుపతి తదితరి మత్స్యకారులకు చెందిన కట్టల వలలు, డిస్కో వలలు, చందా వలలు, బెత్తు వలలు, రౌండ్ వలలు తో పాటు గుంటుపల్లి బాబురావు చెందిన ఒక మర బోటుఅగ్నికి ఆహుతయ్యాయి. అలానే చేపల వేట చేసే సామాగ్రి కూడా అగ్నిలో కాలి బూడిదయ్యాయి. సమాచారం అందుకున్న ఇచ్ఛాపురం అగ్నిమాపక సిబ్బందితోపాటు కవిటి ఎస్సై రవివర్మ, మెరైన్ సిబ్బందితో పాటు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియ రావలసి ఉంది. పూర్తిస్థాయి వివరాలు విచారణ అనంతరం తెలియజేస్తామని అధికారులు తెలియజేస్తున్నారు. చేపల వేటకు ప్రధాన కారణమైన వలలు ఇతర సామాగ్రితో పాటు బాబురావుకు చెందిన మరబోటు అగ్నికి ఆహుతయ్యాయి. వారంతా బోరున విలపిస్తున్నారు. తన జీవనాధారం దెబ్బతిందని ప్రభుత్వము వెంటనే ఆదుకోవాలని నష్టపరిహారం అందించాలని కోరుతున్నారు. సంఘటన తెలిసిన వెంటనే స్థానిక మాజీ సర్పంచ్ ఎస్పీ నారాయణస్వామి కవిటి మండలం తెలుగుదేశం అధ్యక్షుడు పి. కృష్ణారావు ఘటన స్థలానికి చేరుకొని బాధితులకు ఓదార్చి పరామర్శించారు. అలానే శుక్రవారం ఉదయం ఎమ్మెల్సీ నర్తు రామారావుతో పాటు, నియోజవర్గ వైసీపీ సమన్వయకర్త సాడి శ్యాంప్రసాద్ రెడ్డి, పెద్ద కర్రీవానిపాలెం సంద్రుతీరంలో గల ఘటనా స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించి ఓదార్చారు.

**మత్స్యకార బాధితులను ఆదుకుంటాం : ప్రభుత్వ విప్ బెందాళం అశోక్**

గురువారం అర్ధరాత్రి పెద్ద కర్రివానిపాలెం సముద్రతీరంలో జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన మత్స్యకారులకు ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ అభయం ఇచ్చారు. సంఘటనా స్థలంలో పరిశీలన చేసి బాధితులను ఓదార్చి పరామర్శించారు. ఈయనతో పాటు మాజీ జడ్పిటిసి బెందాళం రమేష్, తిరుమలరావు కవిటి ఎస్సై రవివర్మ, ఎంపీడీవో ఎల్.త్రినాథ్, ఏవో శ్రీనివాసరెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లు ప్రక్రియ వేగవంతం చేయండి : ఈఆర్వో



**ఆమదాలవలస, జూన్ 19 (ప్రభాతవార్త) :**

బిఎల్వోలు ఓటర్లు ప్రక్రియ వేగవంతం చేయాలని నియోజవర్గం ఎన్నికల నమోదు అధికారి ఎం.లావణ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ (సర్) ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతుందని తెలిపారు. ఆముదాలవలస అసెంబ్లీ నియోజకవర్గం పరిధి మొత్తం 1,93,043 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. వీరిలో ఇప్పటివరకు 53,262 ఎన్యుమరేషన్ ఫార్మ్స్ (ఈ ఎఫ్ ఎస్) పంపిణీ చేయబడినవని తెలిపారు. ఇది మొత్తం ఓటర్లు లో 27.59 శాతం అయ్యిందని తెలిపారు. ఇంకా 1,39,781 పంపిణీ చేయవలసి ఉన్నదని, పంపిణీ చేయబడిన ఫారంలను సేకరించి డిజిటలైజన్స్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, ప్రజలు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని సర్ కు సహకరించాలని, స్వచ్ఛమైన ఖచ్చితమైన ఓటర్ జాబితా నిర్మాణం కోసం ప్రతి ఓటరు సహకారం అవసరమని ఎన్నికల నమోదు అధికారి లావణ్య కోరారు.

# పిడుగుపాటుకు ఆవు మృతి.. రైతుకు తీవ్ర నష్టం



**కవిటి, జూన్ 19 ప్రభాతవార్త:**

మండలంలోని జగతి గ్రామానికి చెందిన రైతు పూడి వంశి మోహన్‌కు చెందిన ఆవు పిడుగుపాటుకు గురై మృతి చెందింది. శుక్రవారం మధ్యాహ్నం కురిసిన వర్షం సమయంలో భారీ ఉరుములు, మెరుపులతో కూడిన పిడుగు తోట ప్రాంతంలో పడగా, తోటలో మేత మేస్తున్న ఆవు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. సమాచారం అందుకున్న రైతు వెంటనే పశుసంవర్ధక శాఖ అధికారులకు, వెటర్నరీ వైద్యులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న వైద్యులు ఆవును పరిశీలించి పిడుగుపాటు కారణంగానే మృతి చెందినట్లు నిర్ధారించారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకుని తగిన పరిహారం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# అరకు పార్లమెంట్ టీడీపీ మహిళా అధికార ప్రతినిధిగా ముగిది జయశ్రీ



**వీరఘట్టం, జూన్ 19, ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంటరీ అధికార ప్రతినిధిగా పాలకొండ పట్టణానికి చెందిన ముగిది జయశ్రీని నియమిస్తూ టిడిపి పాలకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ పడాల భూదేవి ప్రకటించారు. ఈమె కుటుంబానికి 1983 నుండి తెలుగుదేశం పార్టీతో సుదీర్ఘ అనుబంధం ఉంది. ఈమె భర్త ముగిది అప్పలనాయుడు డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందారు. ఈయన గతంలో టిడిపి పార్టీ మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేల వద్ద పీఏపీఎస్, ఓ ఎస్ డి గా కూడా విధులు నిర్వర్తించారు. సీనియర్ టిడిపి నాయకులుగా ప్రజా పరిపాలనపై పూర్తి అనుభవం, పట్టు ఉంది. జయశ్రీ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ తెలుగుదేశం పార్టీలో తనదైన శైలిలో చురుకైన పాత్రను పోషిస్తున్నారు. పార్టీ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటూ అధిష్టానం ఆదేశాలను శిరసావహిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలో పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఎంతో కీలకమైన పదవిని పార్టీ కట్టబెట్టింది. పార్లమెంటు స్థాయిలో పదవి లభించడం పట్ల ఇన్‌చార్జ్ భూదేవికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో తాను మరింత ఉత్సాహంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె వెల్లడించారు. ఆమెకు పదవి రావడం పట్ల టిడిపి పాలకొండ మండల పార్టీ అధ్యక్షులు గండి రామినాయుడు, పట్టణ శాఖ అధ్యక్షులు గుమ్మడి సింహాద్రి తోపాటు పలువురు ప్రముఖులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అభిమానులు అభినందనలు తెలిపారు .

# రేపు 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రధాన వేడుకలు

## కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర్ రెడ్డి



**వీరఘట్టం, జూన్ 19 ప్రభాతవార్త**

'యోగాంధ్ర' పిలుపులో భాగంగా ఈనెల 21వ తేదీన జిల్లా కేంద్రం పార్వతీపురంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రధాన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆదివారం ఉదయం 6.00 గంటల నుండి 8.00 గంటల వరకు పార్వతీపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈ ప్రధాన యోగా ఉత్సవం జరగనుందని తెలిపారు. నిత్య జీవితంలో యోగాను ఒక భాగంగా మార్చుకోవడం ద్వారా ఒత్తిడి లేని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవచ్చని అన్నారు. యోగా అనేది కేవలం వ్యాయామం కాదు, అది మన సంస్కృతి. మనకు అందించిన అమూల్యమైన ఆరోగ్యం వరమని ఆయన అన్నారు. జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఈ యోగా వేడుకలలో భాగస్వాములై, ఆరోగ్యకరమైన సమాజ స్థాపనకు తోడ్పడాలని కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం ఇందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని కలెక్టర్ తెలిపారు. ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం నిర్వహించే ప్రతిష్టాత్మకంగా యోగా కార్యక్రమంలో జిల్లాలోని ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు, వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు పౌర సంఘాల ప్రతినిధులు, ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ప్రతిరోజు వాహన తనిఖీలు



**శ్రీకాకుళం, జూన్ 19 ప్రభాతవార్త:**

వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి శుక్రవారం పాతపట్నం పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులు, కేసు దర్యాప్తు పత్రాలు, పోలీసు సేవల నిర్వహణను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులకు, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా ఒడిశా రాష్ట్ర సరిహద్దు ప్రాంతానికి సమీపంలో ఉన్న పాతపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల విక్రయదారులు, వినియోగదారులపై ప్రత్యేక దృష్టి సారించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాల్లో అందిన ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని, ఎటువంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా వేగవంతంగా పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు పోలీసు శాఖపై మరింత విశ్వాసం పెరిగే విధంగా సేవలు అందించాలని పేర్కొన్నారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా, క్రమశిక్షణతో వ్యవహరిస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలన, ప్రజా సేవల మెరుగుదల దిశగా మరింత సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ అధికారులకు ఆదేశించారు.

# శ్రీకాకుళం వార్త



# సీఎంని కలిసిన ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన



**ఆమదాలవలస, జూన్ 19 (ప్రభాతవార్త):**

ఆమదాలవలస నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అమరావతి ముఖ్యమంత్రి కార్యాలయంలో శుక్రవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. నాగావళి–వంశధార నదుల అనుసంధానానికి చేపట్టాల్సిన పనులపై ముఖ్యమంత్రికి వివరించారు. ఈ ప్రాజెక్టు అమలైతే జిల్లాలో సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారంతో రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే రవికుమార్ వివరించారు. నియోజకవర్గంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారులు, సాగునీటి వనరుల మెరుగుదల, ప్రజలకు అవసరమైన ఇతర అభివృద్ధి పనులకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి, ప్రతిపాదనలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే కూన రవికుమార్ ఈ సందర్భంగా తెలియజేశారు.

# పి.పి.పి విధానం రద్దు చేయాలి : మున్సిపల్ కార్మికుల ధర్నా



**పలాస, జూన్ 19 ప్రభాతవార్త:**

మున్సిపాలిటీలో సేవలను పి.పి.పి (పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్) విధానంలో ప్రైవేటీకరించేందుకు తీసుకొచ్చిన జీఓ నంబర్లు 975, 673లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పలాస మున్సిపల్ కార్మికులు శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కె.వెంకటి, బి.కుర్మారావు మాట్లాడుతూ శాశ్వత పనుల్లో ప్రైవేటీకరణ విధానాలను అమలు చేయడం వల్ల కార్మికులు ఉద్యోగ భద్రత కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. 2016లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం 'సమాన పనికి సమాన వేతనం' అమలు చేయాలని, అలాగే 2018లో హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు మున్సిపల్ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌కు అందజేశారు. 2011–12 సంవత్సరాలకు సంబంధించిన 20 నెలల పీఎఫ్ బకాయిలను కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని, 2024లో జరిగిన ఏడు రోజుల సమ్మె కాలానికి సంబంధించిన వేతనాలను చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సి.హెచ్.మురుగన్, కె.ఈశ్వరరావు, అమర్, కె.బాలు, భాస్కర్, తిరుపతి, సావిత్రి, గులాబీ, భాను, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి చిన్న చేయూతనివ్వండి

## కిడ్నీ ఆపరేషన్‌కు దాతలు ముందుకు రావాలని ప్రదీప్ వేడుకోలు



**పాతపట్నం, జూన్ 19 ప్రభాతవార్త**

ఏ తల్లిదండ్రుల కైనా వాళ్ల పిల్లల కంటే ఈ ప్రపంచంలో ఏది ఎక్కువ కాదు. వారికోసం ఆ తల్లిదండ్రులు ఏదైనా చేయాలనుకుంటారు.. కానీ ఆర్థిక పరిస్థితి సహకరించక తమలో తామే తల్లడిల్లుతుంటారు. మరి ఆ పిల్లల ఆరోగ్యానికి తీవ్రమైన సమస్య వస్తే, ఆ సమస్య ప్రాణం మీదికి వస్తోంటే ఆ తల్లిదండ్రుల పరిస్థితి నరకమే అవుతుంది. సరిగ్గా అలాంటి పరిస్థితే పాతపట్నం మేజర్ పంచాయతీకి చెందిన బుటుకూరు ప్రదీప్ కీర్తి అనే ఓ నిరుపేద తెల్లదండ్రులకు వచ్చింది. చేసేది ఏమీ లేక వారు తమ చిన్నారి కూతురు కిరణ్మయిని బ్రతికించుకుందామని వాళ్లు శ్రీకాకుళం జెమ్స్ ఆస్పత్రికి తరలించారు. వారు మీ పాపకు కిడ్నీలో ఇన్ఫెక్షన్ ఉంది సర్జరీ చేయాలని చెప్పారు. అందుకు ప్రదీప్ అంత డబ్బు పెట్టే స్తోమత నాకు లేదు అనడంతో జేమ్స్ హాస్పిటల్ వారే సీఎం రిలీఫ్ ఫండ్‌ను ఉపయోగించి సర్జరీ చేసి కిడ్నీలో స్టంట్ వేశారని తెలిపాడు. అయితే కొద్ది రోజులు బాగానే ఉన్నా మళ్ళీ సమస్య మొదటికే వచ్చిందని, ఇప్పుడు కిడ్నీని పూర్తిగా తొలగించాలని డాక్టర్లు చెబుతున్నట్టు ప్రదీప్ మీడియా ముందు కన్నీటి పర్యంతమయ్యాడు. మనసున్న దాతలు నా చిన్నారి కూతురు కిరణ్మయిని ఆదుకోవాలని కోరుతున్నాడు. కిరణ్మయి ఆపరేషన్‌కు 2.50 నుంచి 3 లక్షల రూపాయలు వరకు ఖర్చు అవుతుందని తెలిపాడు.

# విజయవాడలో జరిగే ధర్నాను జయప్రదం చేయండి



**రాజాం, జూన్ 19 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో రైతులు, కౌలు రైతులు ఎదు ర్కొంటున్న రైతాంగ సమస్యలపై ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 30వ తారీఖున విజయవాడ ధర్నా చౌక్ దగ్గర జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం విజయనగరం జిల్లా కార్యదర్శి దేగల అప్పలరాజు, రైతు సంఘం నాయకులు ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్ పిలుపునిచ్చారు. విజయనగరంలో అమర్ భవన్ విలేకరుల సమావేశంలో జిల్లా రైతు సంఘం కార్యదర్శి అప్పలరాజు మాట్లాడారు. పలు డిమాండ్ల సాధన కోసం జూన్ 30వ తారీఖున విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరిగే రాష్ట్రస్థాయి ధర్నాను రైతులు, కౌలు రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సంఘం అధ్యక్ష కార్యదర్శులు కె.భీముడు, పురం అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# కొద్దిపాటి గాలికే తెగిన విద్యుత్ వైరు

## పలాసలో గంటలపాటు ప్రజల్లో ఆందోళన..!

**పలాస, జూన్ 19 ప్రభాతవార్త**

పలాస పట్టణంలోని సంజీవ్‌నగర్‌లో శుక్రవారం చోటు చేసుకున్న విద్యుత్ ప్రమాదం స్థానికులను తీవ్ర భయాందోళనకు గురిచేసింది. స్థానికుల కథనం ప్రకారం సంజీవ్‌నగర్‌లో కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాల మధ్య దూరం అధికంగా ఉండడంతో విద్యుత్ తీగలు చాలా కాలంగా కిందికి వేలాడుతూ వస్తున్నాయి. కొన్ని చోట్ల ఒక స్తంభం నుంచి మరో స్తంభం వరకు దాదాపు 150 మీటర్ల మేర గ్యాప్ ఉండటంతో తీగలపై ఒత్తిడి పెరిగిందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం వీచిన బలమైన గాలులకు ఒక విద్యుత్ వైరు తెగి నేరుగా రోడ్డుపై పడిపోయిందని స్థానికులు తెలిపారు. విద్యుత్ వైరు రోడ్డుపై పడిన సమయంలో కరెంట్ సరఫరా నిలిపివేయకపోవడంతో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారింది. చిన్నారులు, వృద్ధులు, వాహనదారులు ఆ మార్గంలో సంచరించాల్సి ఉండటంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోనన్న భయంతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ చేసి సమాచారం అందించినప్పటికీ మొదట్లో ఎలాంటి స్పందన రాలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం పరిస్థితి అదుపులోకి రావడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# పదవీ విరమణ పొందిన డీఆర్వోకు సన్మానం



**కంచిలి, జూన్ 19 ప్రభాతవార్త**

ప్రజా పరిపాలనలో విశిష్ట సేవలు అందించి ఇటీవల పదవీ విరమణ పొందిన డీఆరఓ తమరాల సీతారాం మూర్తికి ఆయన స్వగ్రామమైన మకరాంపురంలో గ్రామ పెద్దలు ఘన సన్మానం నిర్వహించారు. సీతారామ్మూర్తి స్వగృహంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రముఖులు, గ్రామస్తులు పాల్గొని శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. సాధారణ కుటుంబం నుంచి ఉన్నత ప్రభుత్వ అధికారిగా ఎదిగి, తన సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణతో విధులు నిర్వహించిన సీతారామ్మూర్తి గ్రామానికి గర్వకారణమని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బంధుమిత్రులు, అభిమానులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైల్వేట్రాక్‌పై గుర్తు తెలియని వ్యక్తి మృతి

**ఇచ్ఛాపురం, జూన్ 19 ప్రభాతవార్త**

పలాస జిఆర్‌పి రైల్వే పరిధిలో సోంపేట–బారువ రైల్వే స్టేషన్ల మధ్య సుమారు 50 సంవత్సరాల మధ్య వయస్సు గల గుర్తు తెలియని మగ వ్యక్తి అప్‌లైన్‌లో వెళ్లే మార్గంలో రైలు ప్రమాదంలో మరణించడం జరిగినది. మృతుడు నలుపు రంగు ఫుల్ హ్యాండ్ షర్టు, నీలం రంగు జీన్స్ ప్యాంటు కలిగి ఉన్నాడు. మృతదేహంను పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరిన్ని వివరాలకు పలాస జిఆర్‌పి రైల్వే స్టేషన్ కానిస్టేబుల్ వీ.సోమేశ్వరరావు 9492250069 నెంబర్‌కు సంప్రదించవలెను.

# అటకెక్కిన ఎమ్మెల్యే నాగ మాధవి హామీలు

## - ఆవేదనలో నిరుద్యోగులు - బోర్లు తప్ప కానరాని పరిశ్రమలు

విజయనగరం, జూన్ 19, ప్రభాత వార్త



విజయనగరం జిల్లా నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు గాలిలో కలిసిపోయాయి. తాను అధికారం చేపడితే 100 రోజుల్లో 100 కంపెనీలు తెస్తానని చేసిన ప్రకటనలు అటకెక్కిపోయాయి. ఎమ్మెల్యేగా ఆమె విజయం సాధించి రెండేళ్లు పూర్తయినా ఇచ్చిన హామీలు నిలబెట్టుకునే పరిస్థితులు కానరాకపోవడంతో నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఆమె తీరుపై గుర్రు మంటున్నారు. ఇటీవల కాలంలో కొన్నిసార్లు నిర్వహించిన జాబ్ మేళాలు నిరుద్యోగులకు ఏ విధంగానూ ప్రయోజనం చేకూర్చకపోవడంతో వారంతా తీవ్ర అసహనం, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాను సాఫ్ట్వేర్ కంపెనీకి యజమానినని, తనకు దేశ విదేశాల్లో సాఫ్ట్వేర్ కంపెనీల యజమానులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని వారి సహకారం ద్వారా నెల్లిమర్ల నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతకు శాశ్వత ఉపాధి కల్పిస్తానని ఆమె ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదు. ఆమె ఇటీవల హోటళ్లుకు, కేవలం బోరింగులకు మాత్రమే ప్రారంభోత్సవాలు చేస్తుండడంతో యువత సెటైర్లు వేస్తున్నారు. నియోజకవర్గంలోని నెల్లిమర్ల డెంకాడ, పూసపాటిరేగ, భోగాపురం మండలాల్లో కేవలం మహిళలకు కొత్త శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి స్వయం ఉపాధి కల్పిస్తానని చేసిన హామీలు సైతం రూపు దాల్చలేదు. దీంతో మహిళలు సైతం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పెద్ద పెద్ద కంపెనీలకు, పరిశ్రమలకు ప్రారంభోత్సవాలు చేస్తారని నియోజకవర్గ ప్రజలు గత రెండేళ్లగా ఎదురుచూస్తున్న తరుణంలో ఒక్క పరిశ్రమ కు సైతం ప్రారంభించిన దాఖలాలు కనబడకపోవడంతో నియోజకవర్గ ప్రజల ఆశలు నానాటికి సన్నగిల్లుతున్నాయి. ఒకపక్క ఆమె ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం, మరోపక్క అధికార భాగస్వామి పార్టీ తెలుగుదేశం నాయకులతో దూరంగా వ్యవహరించడం పై సర్వత్రా నియోజకవర్గంలో తీవ్ర చర్చ జరుగుతోంది. రాజకీయ వ్యవస్థలో గతంలో ఎన్నడూ చూడని ఎమ్మెల్యే స్థాయి ప్రజాప్రతినిదిని తాజాగా చూస్తున్నామని చర్చించుకుంటూ ముక్కుని వేలేస్తున్నారు. ఆమె ఇచ్చిన హామీలు మిగిలిన మూడు సంవత్సరాల పదవీకాలంలోనైనా అమలై కార్యరూపం దాలిస్తే తమ జీవితాలు మారుతాయని నిరుద్యోగులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

# ఎం.వీ.జీ.ఆర్ కళాశాల అసోసియేట్ ఎన్.సి.సి ఆఫీసర్కు అవార్డు

విజయనగరం, జూన్ 19, ప్రభాతవార్త :



విశాఖపట్నంలోని గీతం యూనివర్సిటీలో ఇటీవల నిర్వహించిన సి.ఏ.టీ.సి-5 (కంబైన్డ్ యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ -- 5)లో ఎం.వీ.జీ.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన అసోసియేట్ ఎన్.సి.సి ఆఫీసర్ (ఏ.ఎన్.ఓ) లెఫ్టినెంట్ ఎన్. మెహర్ వాసు ప్రతిష్టాత్మకమైన ఉత్తమ ఏ.ఎన్.ఓ అవార్డు లభించింది. ఈ శిబిరాన్ని విశాఖపట్నంలోని 2(ఏ) సి.టీ.ఆర్ ఎన్.సి.సి యూనిట్ (ఆర్మీ వింగ్) కమాండింగ్ ఆఫీసర్, లెఫ్టినెంట్ కల్నల్ కార్తీక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బహుమతి ప్రదానోత్సవంలో యూనిట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ జి. భద్రయ్యతో పాటు యూనిట్ పీ.ఐ సిబ్బంది, ఏ.ఎన్.ఓలు, క్యాడెట్లు వంటి సీనియర్ ఎన్.సి.సి అధికారులు పాల్గొన్నారు. లెఫ్టినెంట్ ఎన్. మెహర్ వాసు తన ఆదర్శప్రాయమైన నాయకత్వం, ఎన్.సి.సి శిక్షణ పట్ల నిబద్ధత, సమర్థవంతమైన శిబిర నిర్వహణ, క్యాడెట్ల సర్వతోముఖాభివృద్ధి పట్ల అంకితభావానికి గుర్తింపుగా ఈ అవార్డును అందుకున్నారు. శిబిరంలో ఆయన కనబరిచిన అద్భుతమైన ప్రదర్శన, చేసిన కృషి, పాల్గొన్న ఎన్.సి.సి అధికారులు, శిక్షణా సిబ్బందిలో ఆయనకు ఈ విశిష్ట గౌరవాన్ని సంపాదించిపెట్టాయి. ఈ ఘనతకు గుర్తింపుగా ఎం.వి.జి.ఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లెఫ్టినెంట్ ఎన్. మెహర్ వాసును సత్కరించింది. సంస్థకు కీర్తిని తెచ్చినందుకు నేషనల్ క్యాడెట్ కార్ప్స్ విలువలను నిలబెట్టినందుకు కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, ఎన్.సి.సి క్యాడెట్లు ఆయనను అభినందించారు. ఈ విజయం ఎం.వి.జి.ఆర్ ఎన్.సి.సి యూనిట్కు అపారమైన గర్వాన్ని తెచ్చిపెట్టిందని, నాయకత్వం, క్రమశిక్షణ, దేశ సేవలో శ్రేష్ఠత కోసం కృషి చేస్తున్న క్యాడెట్లందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందని కళాశాల యాజమాన్యం పేర్కొన్నది.

# మహిళల భద్రతపై విద్యార్థులకు అవగాహన

మెరకముడిదాం, జనవరి 19:(ప్రభాతవార్త ):



మండలం బిల్లలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధరాయవలస ఎస్సై జె. లోకేష్ కుమార్ , సిబ్బంది సందర్శించి విద్యార్థులతో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించడమైనది, ముఖ్యంగా మహిళా భద్రత,దాంతోపాటు చిన్న పిల్లలపై జరిగే నేరాలు పోక్సో గురించి అవగాహనపరిచి గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ మొదలగు విషయాల గురించి అలాగే ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి అవగాహన పరచడమైనది. విద్యార్థులు అంతా కూడా క్రమశిక్షణతో మెలిగి మంచి లక్ష్యంతో చదువుకోవాలని తెలియజేయడమైనది. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు టాస్ పరీక్షలు

మెరకముడిదాం, జూన్ 19:



మండలంలో గర్భాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆరు ఏడు సంవత్సరాల బడి ఈడు పిల్లలకు ఫైలేరియాసిస్ వ్యాధి తీవ్రత తెలుసుకునేందుకు ట్రాన్స్మిషన్ అసెస్మెంట్ సర్వే (టాస్) నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం చినబంటుపల్లి,ఇప్పలవలస, కొర్లాం, కొండ లావేరు సచివాలయ పరిధి గ్రామాల్లో ఈ సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు అజయ్, రెనీషా, ఈవో మురళి, హెచ్ ఏ రవి కుమార్, ఎల్ టి అరుణ, ఎం ఎల్ హెచ్ పి రమాదేవి, ఏఎన్ఎం లలిత ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ఉచిత రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన

గరివిడి, జూన్ 19,ప్రభాత వార్త:



స్థానిక సహాయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గరివిడి వంటకం ఫంక్షన్ హాలులో నిర్వహించిన ఉచిత రక్త దాన శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. రక్త దాతలు స్వచ్ఛందంగా శిబిరానికి విచ్చేసి రక్తాన్ని దానం చేసి తమ సేవాగుణాన్ని చాటుకున్నారు. శిబిరాన్ని ఎస్ ఎం ఎస్ అల్లాయిస్ పరిశ్రమ యూనిట్ హెడ్ వాకాడ గోపి ప్రారంభించి రక్తాన్ని దానం చేశారు. 55 మంది దాతలు రక్త దానానికి ముందుకు రాగా 38 మంది దాతలు నుండి విశాఖపట్నం ఏ ఎస్ రాజా బ్లడ్ బ్యాంక్ వైద్యులు, సిబ్బంది రక్తాన్ని దాతలు నుండి సేకరించారు.,కార్యక్రమంలో గరివిడి మండల జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు, సహాయ్ అధ్యక్షుడు ఉప్పు శ్రీనివాసరావు, ఫేకర్ జి ఎం రామకృష్ణ, గరివిడి పశువైద్య కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ రవి కుమార్,మహాలక్ష్మి మినరల్స్ సంస్థ చైర్మన్ భరత్ రెడ్డి,బ్రహ్మ కుమారి లత, వైకాపా నేత పి.కుమార్, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఆలమూరు సత్య శ్రీనివాస్, ఫేకర్ రిటైర్డ్ ఉద్యోగి మేదరమెట్ల వెంకటేశ్వరరావు,కొండ పాలెం మాజీ ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్ ప్రభృతులు పాల్గొన్నారు. ఎస్ ఎం ఎస్ ఉద్యోగులు, యువత ఉత్సాహంగా రక్త దానం చేసి తమ సేవాగుణాన్ని,సేవా భావాన్ని చాటుకున్నారు.

# ఆటోడ్రైవర్లు రహదారి నిబంధనలు పాటించాలి

నెల్లిమర్ల, జూన్ 19, ప్రభాతవార్త:



ఆటోడ్రైవర్లు రహదారి నిబంధనలు పాటించాలని నెల్లిమర్ల ఎస్సై జి గోపాలరావు సూచించారు. మండలంలోని బొప్పడాశీ గ్రామం లో ఆటో డ్రైవర్లతో ఎస్సై గోపాలరావు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు అందరూ జాగ్రత్తగా వాహనాలను నడపాలని అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పరిమితికి లోబడి ప్రయాణికులను ఎక్కించుకోవాలని, పరిమిత వేగంతోనే వాహనాలు నడపాలని ఆయన ఆదేశించారు. వాహనానికి సంబంధించిన అన్ని రికార్డు లను కలిగి ఉండాలని అన్నారు. అదేవిధంగా సైబర్ నేరాలు, మహిళల భద్రతకు సంబంధించిన విషయాలు, డ్రగ్స్ పై అవగాహన కల్పించేందుకు అందరి సహకారం ఉండాలని తెలియచేశారు, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ విడుదల చేసిన పోస్టర్లను ఈ సందర్భంగా ఎస్ ఐ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థినులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన : టౌన్ సీఐ

సాలూరు, జూన్19, ప్రభాతవార్త :



సాలూరు పట్టణ లైన్స్ క్లబ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో టౌన్ సీఐ అప్పలనాయుడు ఆధ్వర్యంలో శక్తి టీమ్ ప్రోగ్రామ్ నిర్వహించి విద్యార్థినిలకు గుడ్ టచ్ బేడ్ టచ్ పై అవగాహన కల్పించారు ఆయన మాట్లాడుతు మహిళలు ఇంకా బాలికల రక్షణకు సంబంధించిన చట్టాలు,అత్యవసర సహాయ నంబర్లు,సైబర్ నేరాల పట్ల అప్రమత్తత పై పోలీసుశాఖ చేపడుతున్న చర్యల గురించి క్షుణ్ణంగా వివరించారు.అలాగే విద్యార్థినులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు బాలల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని,ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలనికోరారు. పట్టణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సజావుగా సర్వ సభ్య సమావేశం

బలిజిపేట, జూన్ 19, ప్రభాతవార్త :



బలిజిపేట మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ గుడివాడ నాగమణి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ సంబంధించిన టువంటి జడ్పిటిసి అధికారులను ప్రశ్నించారు. ప్రతి రైతుకు సరిపడిన విత్తనాలు, ఎరువులు చేరే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు శివ గణేష్ మాట్లాడుతూ ప్రతి రైతు కూడదు స్థానంలో నానో యూరియా వెయ్యడం వల్ల ఉపయోగం వలన చాలా లాభాలు ఉన్నాయని తెలిపారు మండలంలో ప్రతి గ్రామంలో రైతు సేవా కేంద్రాల ద్వారా మరియు ప్రతి ఎరువుల దుకాణాలకు సరిపడినంత దశలవారీగా విడుదల జరిగిందని తెలిపారు. ఈ విషయాన్ని గ్రహించి పంట పండించే రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు తదుపరి విద్య విధానములు ప్రభుత్వ బడుల్లో చాలా మెరుగుపడ్డాయని దానికి కారణం అందరి శ్రమ మరియు విద్యార్థుల కృషి ఉందని తెలిపారు మొట్టమొదటిసారిగా మన మండలానికి జిల్లాలో మూడో స్థానంగా నిలిచిందని తెలిపారు. తదుపరి మండలంలో వివిధ పాఠశాలల్లో 16 త్రిబుల్ ఐటీ కి సెలెక్ట్ అయ్యారని ఆనందం వ్యక్తం చేశారు మన మండలంలో మొత్తం 98 శాతం గుర్తిస్తున్నట్లు ఉత్తీర్ణత అయినట్లు తెలిపారు ఇటీవల ఉత్తీర్ణత దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ బడులకు ముగ్గు చూపుతున్నట్లు ఎంఈఓ సింహాచలం తెలిపారు .చివరగా ఆర్డబ్ల్యూఎస్ అధికారి మాట్లాడుతూ ఇటీవల నిర్వహిస్తున్న పెదపింకి గ్రామంలో అభివృద్ధి పనులు జడ్పిటిసి అలోచించి జాగారం అధికారులను నిలదీసి అడిగారు వాటిపై పంచాయతీరాజ్ అధికారి మాట్లాడుతూ గ్రామంలో 18 వరకు గాను 14 వర్కులు ఇటీవల పూర్తి చేయడం జరిగింది. మిగతా మరికొద్ది రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి అలజింగ్ రవికుమార్ ఎంపీడీవో కృష్ణవేణ, తాసిల్దార్ బాలమురళీ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎల్.కోట క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్

లక్కవరపుకోట, జూన్ 19, ప్రభాత వార్త:



ఎల్.కోట మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు . ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. ప్రజాదర్బార్లో మొత్తం 20 వినతులు రాగా... అందులో ప్రధానంగా పెన్షన్ల మంజూరు కోసం అత్యధికంగా 17 వినతులు వచ్చాయి ప్రజల నుంచి వినతులను స్వీకరించిన ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి వాటిని నిశితంగా పరిశీలించారు. ప్రజల సమస్యల పట్ల తక్షణమే స్పందించి, ఆయా విభాగాల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాలని, ప్రజాదర్బార్లో వచ్చిన వినతులను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు, మౌలిక సదుపాయాలు ప్రజలకు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆమె స్పష్టం చేశారు.

# 40 పశువులతో వాహనం సీజ్



దత్తిరాజేరు, జూన్ 19, ప్రభాతవార్త :

ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా లారీలో తరలిస్తున్న 40 పశువులను పట్టుకొని, వాహనాన్ని సీజ్ చేయడం జరిగిందని పెదమానాపురం ఎస్సై జి కళాధర్ తెలిపారు పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారంసిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేపడుతుండగా పార్వతీపురం సంత నుండి తుని సంతకు 40 పశువులు కంటైనర్లో వెళ్తుండగా తనిఖీల్లో భాగంగా 40 పశువులు ను పట్టుకోవడం జరిగిందన్నారు పశువుల తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగింది అన్నారు.

# చదువుకొనే పిల్లలను పనిలో పెట్టుకుంటే నేరం : లేబర్ ఆఫీసర్

సాలూరు, జూన్19, ప్రభాతవార్త :



సాలూరు పట్టణంలో 14 ఏళ్ల లోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని లేబర్ ఆఫీసర్ జి.సంతోష్ కుమార్ అన్నారు.దీని గురించి శుక్రవారం టౌన్ లో ఉన్న పలు టీదుకాణాల్లో ఇంకా టిఫిన్ హోటల్లో అలాగే ఇతర వ్యాపార సంస్థలలో అవగాహన కల్పించారు. అనంతరం లేబర్ ఆఫీసర్ మాట్లాడుతు విద్య బాలల హక్కుఅని అలాగే బాలకార్మికుల చట్టాలను తప్పనిసరిగా షాపుల యజమానులు పాటించాలని సూచనలు చేశారు. అంతేకాకుండా బాల్యవివాహాలు కూడా చట్టపరంగా నేరమని ఎవరైనా ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడితే పోలీసువారికి గాని మాకు తెలియపరచాలని క్లారిటీ ఇచ్చారు.కార్మిక శాఖ సిబ్బంది,సోషల్ వెల్ఫేర్,ఎన్జీఓ ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

# 14 మంది వాహనదారులకు అపరాధ రుసుము వసూలు

వేపాడ, జూన్ 19 ,ప్రభాతవార్త:



విశాఖ- అరకు జాతీయ రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న వాహనాల యజమానులకు అపరాధ రుసుము విధించినట్టు ఏఎస్ఐ బొబ్బిలి నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం వేపాడ మండలంలోని బొద్దాం గ్రామానికి సమీపంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతున్న 14 మంది నుండి 8500 రూపాయలు అపరాధ రుసుము వసూలు చేసినట్టు ఆయన తెలిపారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా వాటి నివారణకు గాను ఈ తనిఖీలను చేపడుతున్నామని, ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని ఆయన కోరారు. వల్లంపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మైనర్లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులపై కూడా చర్యలు తీసుకోవలసి వస్తుందని ,మైనర్లకు ఎవరూ వాహనాలు ఇవ్వద్దని ఈ విషయంలో పిల్లల తల్లిదండ్రులంతా సహకరించాలని కోరారు.

# యోగా విద్యార్థుల జీవనంలో భాగం కావాలి

రామభద్రపురం, జూన్ 19, ప్రభాత వార్త:



విద్యార్థులు యోగాను తమ జీవన విధానంలో భాగం చేసుకోవాలని నాయుడువలస పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ జెసి రాజు విద్యార్థులకు సూచించారు.శుక్రవారం ఆయన విద్యార్థులు ,ఉపాధ్యాయులతో యోగాంధ్రను విజయవంతం చేయాలని కోరుతూ అవగాహన, యోగాభ్యాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం, ప్రశాంతత,ఏకాగ్రత, వత్తిడి నుండి ఉపశమనం కలిగేలా యోగాను ప్రతివారు అలవాటుగా చేసుకోవాలన్నారు. ఈ నెల 21 వ తేదీన నిర్వహించనున్న ప్రపంచ యోగా దినోత్సవంలో భాగస్వామ్యం అయ్యేలా విద్యార్థులు ,ఉపాధ్యాయులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులచే వివిధ యోగాసనాలను అభ్యసింపచేశారు. ఉపాధ్యాయులు రాజమ్మ, జగదీశ్వరి,కృష్ణం నాయుడు, ఎన్ వి రమణ విద్యార్థులు పాల్గొన్నారు.

# రీసర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి : జె.సి

దత్తిరాజేరు, జూన్ 19, ప్రభాతవార్త :



రైతులు సహకారంతో భూ సర్వే వేగవంతంగా అధికారులు పూర్తి చేస్తారని జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్ తెలిపారు పెదమా నాపురం రెవిన్యూ పరిధిలో గల భూములను రెవెన్యూ అధికారులు శుక్రవారం రీసర్వే చేస్తుండగాఅకస్మాత్తుగా జె.సి రీ సర్వేను పరిశీలించారు, రైతుల భూ సర్వే భూ హద్దులను అధికారులు ఏవిధంగా గుర్తిస్తున్నారని చెప్పాలని సర్వేర్లు అడిగారు. రికార్డ్ స్కెచ్ మ్యాప్ ద్వారా జెసికి వివరించారు. సర్వే పక్కాగా ఉండాలని అధికారులకు సూచించారు సర్వే చేసేటప్పుడు రైతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. సర్వేలో తప్పొప్పులు లేకుండా చేయాలన్నారు. గ్రామాల్లో దండోరా, రైతులకు తెలియపరచిన తర్వాత సర్వే చేయాలన్నారు. రైతులు కొన్ని సమస్యలను జెసి దృష్టికి తీసుకువెళ్లగా అధికారులు మీ సమస్యకు పరిష్కారం మండలాధికారులు చేస్తారని రైతులకు హామీఇచ్చారు. కార్యక్రమంలో తాసిల్దార్ హరి కిరణ్ రీ సర్వే డిటిరత్నకుమారి మండల ఇన్చార్జి సర్వేయర్ శివకుమార్ వీఆర్వో కార్తికే గ్రామ పెద్దలు కోపరేటివ్ డైరెక్టర్ గంట వెంకట్ లక్ష్మి గంట తులసి నాయుడు గేదెల రామసత్యం గొర్లి వెంకటరమణ పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు పనిముట్లు, దుస్తుల పంపిణీ

నెల్లిమర్ల, జూన్ 19, ప్రభాతవార్త:



నెల్లిమర్ల పట్టణంలో పారిశుధ్య పనులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు, కార్మికులకు అవసరమైన పనిముట్లు, దుస్తులను నగర పంచాయతీ కమిషనర్ కిల్లాన అప్పలరాజు శుక్రవారం పంపిణీ చేశారు. 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమంలో భాగంగా పట్టణ పారిశుధ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం, రక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఈ సామగ్రిని వారికి అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25
వార్త

# ఓటు తారుమారు కాకుండా చూసుకోవాలి : వలిరెడ్డి

చీపురుపల్లి, జూన్ 19, ప్రభాతవార్త :



రాజ్యాంగం లో ఓటు విలువ చాలా గొప్పది కాబట్టి సర్ కార్యక్రమంలో ఓట్లు తారుమారు కాకుండా ప్రతి ఒక్క కార్యకర్త అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అధ్యక్షులు వరి రెడ్డి శ్రీనివాస నాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు చీపురుపల్లి పట్టణ పరిధిలోని పలు ప్రాంతాలను ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రతి వైస్సార్ పార్టీ బి ఎల్ ఏ లు చాలా అప్రమత్తంగా ఉండాలి అని కోరారు.చీపురుపల్లి పట్టణం 138 పోలింగ్ బూత్ పరిధిలో సర్ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా వైస్సార్ పార్టీ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్ వెరిఫికేషన్ ప్రక్రియలో బి ఎల్ వో లు తో బి ఎల్ ఏ లు కోర్డినేషన్ చేసుకోవాలన్నారు. ప్రతి ఓటు విలువైనది అని అర్హత వున్న ఏ ఒక్కరి ఓటు కూడా తొలగించకుండా చూడాలి అని అన్నారు, ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిభందనలు ప్రకారం ఫాలో అవ్వాలి అని అన్నారు,ఓటర్లు కూడా ప్రతి బూత్ లో మీ ఇంటికి వచ్చిన బి ఎల్ ఓలకు బిఎల్ఏలు సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ తమ ఓట్లు ఉన్నాయో లేదో తప్పనిసరిగా తెలుసుకోవాలని కోరారు, కార్యక్రమంలో జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, బి ఎల్ ఓ భవాని, బి ఎల్ ఏ చంద్రశేఖర్ గుప్తా, అబ్బాస్, శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో విద్యుత్ స్తంభాలు తాకరాదు

పాచిపెంట, జూన్ 19, ప్రభాతవార్త:

ఎడతెరిపి లేకుండా వరుసగా కురుస్తున్న వర్షాల ప్రభావంతో మండల వాసులు విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పాచిపెంట ఎస్సై ఎల్ అర్జున్ హెచ్చరించారు. వర్షాకాలంలో విద్యుత్తు తరచూ సాంకేతిక కారణాల వలన విద్యుత్తుసరఫరాకు అంతరాయం కలుగుతుందని అలాంట పరిస్థితుల్లో విద్యుత్తు స్తంభాలు వద్ద సర్వీస్ వైర్లు ను చేతులతో ఊపటం సొంత నిర్ణయాలు తీసుకోవటం చేయరాదని. ఎవరు విద్యుత్ స్తంభాలను , మన ఇండ్లలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే అనుభవం కలిగిన ఎలక్ట్రీషియన్ తో మాత్రమే విద్యుత్ పనులను చేయించుకోవాలనీ కోరారు.గ్రామాల్లో పని చేసే ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ లు ఎటువంటి విద్యుత్ ప్రమాదాల గురికాకుండా తగు జాగ్రత్తలతో చేయించుకోవాలని, హై టెన్షన్ వైర్లుకు తగులుతున్న చెట్ల కొమ్మలను, తీగలను గ్రామస్తులు తొలగించకుండా విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం అందించి వారిద్వారా హై టెన్షన్ వైర్లుకు తగులుతున్న చెట్ల కొమ్మలను, తీగలను తొలగించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఇంట్లో వాడే గీజర్లు విద్యుత్ కుక్కర్లో చిన్నపిల్లలు దూరంగా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు కోరారు.

# సమావేశానికి పూర్తి సమాచారంతో హాజరు కావాలి

పాచిపెంట, జూన్ 19, ప్రభాతవార్త:

మండల సర్వసభ్య సమావేశానికి హాజరైనప్పుడు అధికారులు గత సమావేశంలో ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన సమస్యలకు సమావేశానికి వచ్చినప్పుడు వాటి పరిష్కార దిశలో అధికారులు పనిచేయాలని ఎంపీపీ. బి. ప్రమీల అన్నారు. మండల కేంద్రమైన పాచిపెంట మండల సర్వసభ్య సమావేశము మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో శుక్రవారం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో తొలత పాచిపెంట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని బి అనంతలక్ష్మి మాట్లాడుతూ, ప్రాజెక్ట్ పరిధిలో బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని బాల్య వివాహాలపై అవగాహన సదస్సులు ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ కేంద్రాల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ వైస్ ఎంపీపీ నారాయణ,తహసిల్దార్ రవి ఎంపీటీసీ సభ్యులు వివిధ శాఖలు అధికారులు పాల్గొన్నారు.

# జరజాపుపేట యుపిహెచ్సి వైద్యురాలిగా మోనిక

నెల్లిమర్ల, జూన్ 19, ప్రభాతవార్త:



నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేటలో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలిగా డాక్టర్ బడబల్ల మోనిక నియమితులయ్యారు. ఈ మేరకు ఆమె శుక్రవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆమె ప్రభుత్వ వైద్యురాలుగా చేరడం ఇదే తొలిసారి.

# బిజెపి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలిగా గౌరీ

నెల్లిమర్ల, జూన్ 19, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ నెల్లిమర్ల మండల మహిళా మోర్చా అధ్యక్షురాలుగా మండలంలోని కొండ గుంపాం గ్రామానికి చెందిన బెల్లాన గౌరీ నియమితులైనట్లుపార్టీ మండల కమిటీ అధ్యక్షుడు మైపాడ ప్రసాద్ తెలిపారు. జిల్లా పార్టీ కార్యాలయంలో తన ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ఇందువ స్మిత,"మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి భూపతిరాజు హర్షవర్దని ల సమక్షంలో బెల్లాన గౌరీ కి నియామక పత్రం అందజేసినట్లు ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకుడు బూర్లె శ్రీధర్, పార్టీ నాయకులు చందక గోవిందరావు, ఆల్తి నల్లి బాబు, నడిపేన నారాయణమూర్తి, మహిళా మోర్చా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల్లో వాగ్దేవి ప్రభంజనం

కొత్తవలస జూన్ 19 (ప్రభాతవార్త) :

ఇంటర్మీడియట్ సప్లమెంటరీ, బెటర్మెంట్ఫలితాలలో వాగ్దేవి జూనియర్ కళాశాల మరోసారి ప్రభంజనం సృష్టించింది అని కరస్పాండెంట్ కోటిన మహేశ్వరావు తెలిపారు. ప్రతి ఏడాదిలాగే ఈ సంవత్సరం కూడా రాష్ట్ర స్థాయిలో అద్భుతమైన ఫలితాలను, జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి, విద్యా ప్రమాణాలలో తన ప్రత్యేకతను చాటుకుంది అని తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో ఎం. పవన్,జి.లోకేష్ భవ్య శ్రీ యోగిత, విజయ్ కుమార్ ,ప్రథమ సంవత్సర 900 పైగా మార్కులు వచ్చాయని తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ కోటిన మహేశ్వరరావు మాట్లాడుతూ, ఈ అద్భుత విజయాల వెనుక ఉన్న ఉపాధ్యాయుల కృషిని అభినందించారు. ప్రిన్సిపాల్స్ సతీష్ , రాజ్ కుమార్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో చరిత్రలో నిలిచిపోయే విధంగా అభివృద్ధి : కళా

గరివిడి ,జూన్ 19, ప్రభాత వార్త



కూటమి రెండేళ్ల పాలనలో చరిత్రలో నిలిచిపోయే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రంలో జరిగాయని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట రావు అన్నారు. కూటమి ప్రభుత్వం చీపురుపల్లి అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. కూటమి చేసిన అభివృద్ధిని ప్రజలలోకి తీసుకువెళ్ళాలని ఆయన కోరారు.దేశం గర్వించదగ్గ అనేక ప్రాజెక్టులు రాష్ట్రానికి తెచ్చిన ఘనత కూటమిదేన్నారు.జిల్లా అభివృద్ధి, సంక్షేమం, కూటమి ప్రభుత్వంఈ రెండేళ్ల పాలనలో సాధించిన ప్రగతిపై గరివిడి లో నిర్వహించిన విజయోత్సవ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చీపురుపల్లి అభివృద్ధి, జిల్లా సమగ్ర అభివృద్ధి దిశగా అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు,చీపురుపల్లి నియోజకవర్గ టిడిపి నాయకులు కుచ్చర్లపాటి త్రిమూర్తులు రాజు,పైల బలరాం, రౌతు కామునాయుడు, ఎస్.సురేష్, బలగం వెంకట రావు, తిరుమలరాజు కిరణ్ , వెంపడాపు రమణ మూర్తి, తూట శ్రీను, జనసేన నేత విసినిగిరి శ్రీను,కోట్ల కృష్ణ, బిజెపి నేత ఎస్ వి ఎల్ ఎన్ రాజు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# హత్యా నేరస్తుడి అరెస్ట్

మక్కువ, జూన్ 19, ప్రభాతవార్త:

మండలంలో కొండ బుచ్చంపేట గ్రామంలో ఇటీవల అనుమానాస్పదంగా మృతి చెందిన మరడ శ్రీనివాసరావు (27) అన్న మరడ వెంకటేష్ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈనెల 13 తేదీన మేడ పైన అనుమానాస్పదంగా మృతి చెందడంతో మృతిని అన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదు చేశామన్నారు. ఆటో ఆదాయ భాగస్వామ్యం ఆదాయంలో వచ్చిన తగాదాలు కారణంగా అచ్యుతరావు (33) మృతుని గోడకు గుద్దించి గొంతు చేత్తో నులిమి చంపినట్లు అచ్యుతరావు ఒప్పుకున్నట్లు పోలీసులు దర్యాప్తులో తేలింది అన్నారు. నిందితుని వాంగ్మూలం ఆధారంగా డిప్యూటీ తహసిల్దార్ సమక్షంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెంకటరమణ తెలిపారు.

